10CTR1:10CTR1.qxd 8/9/2026 11:01 PM Page 1



తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 వార్త వార్షికోత్సవం

## కాణిపాకం ఆలయానికి 2.10 లక్షలు విరాళం

కాణిపాకం, ఆగస్టు 9 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంకు ఇద్దకు భక్తులు ఆదివారం వేర్వేరుగా 2.10 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు బెంగుళూరుకు చెందిన నాగరాజాచారి, దీపిక దంపతులు దేవస్థానంలో అమలు జరుగు తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 59,999 రూపాయలను, గోసంరక్షణ ట్రస్ట్‌కు 50,001 రూపాయలను విరాళంగా అందజేశారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన ఓంసాయి మోటార్స్ అధినేత నీలిమ అనే భక్తు రాలు నిత్యాన్నదాన పథకానికి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు దాతలు విరాళ మొతా_న్ని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికలొస్తున్నాయ్..

## సమన్వయంతో పనిచేయండి
## - సిఎం చంద్రబాబునాయుడు
## - శ్రీ తిరుపతి గంగమ్మగుడి వివాదంపై సీరియస్ !!

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, కుప్పంలో పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎ ం పిఎ శ్రీకాంత్ తదితరులతో శనివారం రాత్రి సిఎం చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని తమ నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈస ందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. పనులు వేగవంతం చేయాలని కడ పి.డి.ని ఆదేశించినట్లు సమాచారం. ఈసందర్భంగా సిఎం మాట్లాడుతూ పార్టీలో నేతలు మరింత సమన్వయం చేసుకుని పనిచేయాల్సి ఉందని ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు తెలపాలని ఆదేశించినట్లు సమాచారం. అలాగే ప్రజల్లో ప్రభుత్వంపై పర్‌సెప్షన్ మరింత పెరిగేలా వారికి పథకాలపై అవగాహన కల్పించాలని సూచించినట్లు తెలిసింది. కాగా కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ గర్భగుడి వివాదంపై సిఎం చంద్రబాబు సీరియస్ అయ్యారని సమాచారం. పూజారులు, భక్తులు ఆలయం మెట్లపై వచ్చి నిరసన తెలిపేదాకా పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించినట్లు తెలిసింది. ఎందుకు ఇలా జరిగిందని నేతలను సిఎం ప్రశ్నించారని సమాచారం. ఇలాంటి వ్యవహారాల్లో ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. అనంతరం పలు అంశాలపై సిఎం చర్చించినట్లు తెలిసింది.

# 3 అంచెలా...! 5 అంచెలా...!

## - స్థానిక సంస్థల ఎన్నికలపై విస్తృతంగా ప్రారంభమైన చర్చ



చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధం అవుతున్న తరుణంలో ఈ సారి ఎన్నికలు ప్రస్తుతం అమలులో వున్న ఐదు అంచెల వ్యవస్థలో జరుగుతాయా! లేక ఇది వరకు అమలులో వున్న ఐదు అంచెల వ్యవస్థలో జరుగుతాయా! అనే విషయంపై ప్రజల్లో విస్తృతంగా చర్చ ప్రారంభమైంది. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరిగి జిల్లాల సంఖ్య పెరగడం, ఇది వరకు విస్తీర్ణంలో పెద్దగా వున్న జిల్లాలు ప్రస్తుతం విస్తీర్ణంలో చిన్న జిల్లాలుగా ఏర్పడటంతో స్థానిక సంస్థల్లో గతంలో అమలులో వున్న మూడు అంచెల వ్యవస్థను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాష్ట్రంలో 2001 సంవత్సరానికి ముందు స్థానిక సంస్థల్లో మూడు అంచెల వ్యవస్థ అమలులో వుండేది. ఈ వ్యవస్థలో గ్రామ స్థాయిలో పంచాయతీ సర్పంచ్, మండల స్థాయిలో మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా స్థాయిలో జడ్పీ ఛైర్మన్లు వుండేవారు. వీరందరు ఎన్నికల్లో ప్రత్యక్షంగా నిలబడి ప్రజల నుండి ఎన్నిక అయ్యేవారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్ పవర్‌ఫుల్‌గా వుండేవారు. అలాగే మండల స్థాయిలో మండల పరిషత్ అధ్యక్షులకు పూర్తి స్థాయి అజమాయిషీ వుండేది. అలాగే జిల్లా స్థాయిలో జిల్లా ప్రథమ పౌరుడైన జడ్పీ ఛైర్మన్ హవా నడిచేది. మూడు నెలలకు ఒకసారి ఎంపిపి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశాలు జరిగేవి. ఈ సమావేశాల్లో గ్రామ పంచాయతీల నుండి సర్పంచ్‌లుగా ఎన్నికైన వారందరు సభ్యులుగా వుండేవారు. మండల పరిషత్ సమావేశాల్లో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచ్‌లు ఎంపిపి దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి మండల పరిషత్ అధ్యక్ష స్థానంలో వున్న వారు చర్యలు తీసుకునే వారు. అలాగే జిల్లా పరిషత్ సమావేశాలు జడ్పీ ఛైర్మన్ అధ్యక్షతన జరిగితే ఈ సమావేశాలకు సభ్యులుగా మండల పరిషత్ అధ్యక్షులు వుండేవారు. మండలాల్లో నెలకొన్న సమస్యలను జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎంపిపిలు జడ్పీ ఛైర్మన్ దృష్టికి తీసుకువస్తే వాటని పరిష్కరించడానికి జడ్పీ ఛైర్మన్ చర్యలు తీసుకునే వారు. ఈ క్రమంలో 2001 సంవత్సరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం అప్పటి వరకు అమలులో వున్న మూడు అంచెల వ్యవస్థను రద్దు చేసి కొత్తగా ఐదు అంచెల వ్యవస్థ అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ వ్యవస్థలో జడ్పీ ఛైర్మన్, మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు పరోక్షంగా జరిగేవి. గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్షంగా జరిగేవి. ఈ వ్యవస్థలో కొత్తగా జడ్పీ ఛైర్మన్, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచ్ పదవులతో పాటు జడ్పీటీసీ, ఎంపిటీసీ పదవులు వచ్చాయి. క్షేత్ర స్థాయిలో రాజకీయ పోస్టులను కట్టబెట్టాలని నిర్ణయించి అప్పటి ప్రభుత్వం ఈ కొత్త పదవులకు ఊపిరి పోసింది. మండల స్థాయిలో జడ్పీటీసీ సభ్యుడి ఎన్నిక ప్రత్యక్షంగా జరుగుతుంది. ఇలా జడ్పీటీసీగా ఎన్నికైన వారు జిల్లా పరిషత్‌లో సమావేశమై ఒక జడ్పీటీసీని జడ్పీ ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు. అంటే జడ్పీ ఛైర్మన్ ఎన్నికల ఈ విధానంలో పరోక్షంగా జరుగుతుంది. అలాగే మండల స్థాయిలో ఎంపిటీసీ పోస్టులు ఆవిర్భావించాయి. మండలంను మండల ప్రాదేశిక నియోజకవర్గాలుగా విభజించి ఎన్నికలు నిర్వహించారు. ఇలా ఎంపిటీసీలుగా ఎన్నికైన వారు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మండల పరిషత్ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఈ విధానంలో మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరుగుతాయి. ఈ విధానంలో జడ్పీటీసీ, ఎంపిటీసీ పదవులకు ఎలాంటి అధికారాలు లేవు. జడ్పీటీసీ సభ్యులకు అయితే మండల స్థాయిలో ప్రత్యేక కుర్చీ సైతం ఏర్పాటు చేయని పరిస్థితి వుంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికలను పాత విధానంలో నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తుండటంతో క్షేత్ర స్థాయిలో ఈ సారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు మూడు అంచెల వ్యవస్థలో జరుగుతాయా! లేక ప్రస్తుతం అమలులో వున్న ఐదు అంచెల వ్యవస్థలో జరుగుతాయా! అనే విషయంపై అన్ని వర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## యువతకు క్రీడాస్ఫూర్తి అవసరం

### - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



ప్రస్తుతం సమాజంలో యువత పాత్ర కీలకమని ఇందులో భాగం గా యువత చదువుతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని క్రీడలు ఆడాలని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని కొన్నెం బట్టు గ్రామంలో నిర్వహిం చిన కొన్నెం బట్టు క్రికెట్ లీగ్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకునేందుకు ఉపయో గపడతా యన్నారు. క్రీడల వల్ల యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు చేకూరుతాయని ఆమె చెప్పారు. ప్రస్తుతం పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ కోరారు. అలాగే యువత కేవలం క్రీడలకే పరిమితం కాకుండా చదువుపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కలసి కొద్దిసేపు క్రికెట్ ఆడి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంగా నెల్లూరు వీర రాఘవన్, జానీ, రమేష్, సతీష్, మురళి రెడ్డి, సీఐ ఎం మురళీకృష్ణ, ఎస్సై అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి



### -"హర్ ఘర్ తిరంగా" వేడుకగా నిర్వహిద్దాం

తిరుపతి,ఆగస్టు 9ప్రభాతవార్త:

రానున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో తిరుపతిలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ఆదివారం వేడుకగా నిర్వహించారు. స్థానిక టాటానగర్, పీకే లేఔట్‌తో పాటు పలు ప్రాంతాల్లో బిజెపి సీనియర్ నాయకుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు జాతీయ జెండాలను అందజేసి, తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయించారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ జెండా దేశ సమైక్యతకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి భారతీయుడు త్రివర్ణ పతాకాన్ని అత్యంత గౌరవంతో ఎగురవేసి, స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి భావనతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి

## కన్నుల పండువగా పార్వేట ఉత్సవం

శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో జరుగుతున్న ఆడి కృత్తిక మహోత్సవాల సందర్భంగా ఆదివారం వైభవంగా పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో గురుకుల్ రాజేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేశారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, సభ్యుడు వాకచర్ల గురప్పశెట్టి ఇఒ బికె వెంకటేశు సారధ్యంలో అర్చకులు హారతులివ్వగా స్వామి అమ్మవార్లను పార్వేటకు తరలించారు. ఈ ఏడాది ఉత్సవాల్లో ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు అవకాశం లేకుండా నిర్వహించటంలో ఇఒ, సూచనలు, అధికారులు సిబ్బంది సమన్వయం, చొరవ సత్ఫలితాలనిచ్చింది. పార్వేట ఉత్సవాన్ని తేరువీధి నుంచిప్రారంభించారు. నెహ్రూవీధి, ముత్యాలమ్మగుడి వీధి,బహాదూరుపేట, నల్లగంగమ్మ గుడి బహాదూరుపేట తెట్టు వద్ద వరకు వెళ్ళింది. ఉత్సవంతో పాటు చిన్న ఆలయాల ఇన్‌చార్జి హేమామాలిని, లక్ష్మయ్య, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరి నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,,ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులుకరుణాకర్ గురుకుల్, సిబ్బంది పాల్గొన్నారు. తప్పెట్ల మోతతో ఉరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉత్సవంతో పాటు కుమారస్వామి ఆలయ కమిటి చైర్మెన్ నెమళ్ళూరు బుజ్జి,సభ్యుడు సతీష్‌కుమార్, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, ఆలయ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం

### సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు



తిరుపతి విద్య, ఆగస్టు 9 ప్రభాత వార్త

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు సమాన అవకాశాలు అందేలా పని చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనే నమ్మకాన్ని తల్లిదండ్రులు, ప్రజల్లో కల్పించే బాధ్యత విద్యాశాఖలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తిరుపతిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ ప్రతిభ, సామర్థం, అనుభవాన్ని పూర్తి స్థాయిలో వినియోగించి విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల స్థాయిని, అవసరాలను గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో బోధన సాగాలన్నారు. ప్రధానోపాధ్యాయులు పరిపాలనా బాధ్యతలతో పాటు సమర్థవంతమైన నాయకులుగా వ్యవహరించి, పాఠశాలల్లో బోధన నాణ్యతను నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు.విద్యార్థుల్లో చదవడం, రాయడం, లెక్కలు వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన స్థాయిలో బోధనా విధా నాన్ని సమర్థంగా అమలు చేయాలని చెప్పారు. గ్రంథా లయ పుస్తకాలను అందుబాటులో ఉంచి పఠన అల వాటును పెంచాలని సూచించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న విజ్ఞాన, శాస్త్ర సాంకేతిక ప్రయోగశాలలను విద్యార్థుల అభ్యాసానికి వినియోగించి, వారు స్వయంగా ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించాలని అన్నారు.విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం, పోషకా హారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలి పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం రూ.1,500 కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షి ంచాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, పాఠశాల సంచులు, బూట్లు తదితర సామగ్రి ప్రతి విద్యార్థికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా పాఠశాలలతో తల్లిదండ్రుల అనుబంధాన్ని పెంచాలని, బడిమానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో, అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక నియంత్రణాధికారి రాజగోపాలరావు, కడప ప్రాంతీయ విద్యాశాఖాధికారి కే. శామ్యూల్, తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్, వివిధ జిల్లాల సమగ్ర శిక్ష అధికారులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు,

## ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు

### తిరుపతిలో క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్‌పో విజయవంతం

తిరుపతిక్రైమ్, ఆగస్టు 9ప్రభాతవార్త:



తిరుపతి నగరంలో మూడు రోజుల పాటు క్రెడాయి తిరుపతి చాప్టర్ ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆదరించిన విజయవంతం చేసిన ప్రజలకు, ఇందుకు సహకరించిన వివిధ కంపెనీల ప్రతినిధులకు క్రెడాయి కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతులు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో భవిషత్తులో మరిన్ని ప్రదర్శనల ద్వారా ప్రజల ఆశయాల సాధనకు తమ వంతు కృషి చేస్తామని క్రెడాయ్ చైర్మన్ గోపినాథ్ ,అధ్యక్షుడు రాంప్రసాద్ తెలియజేశారు క్రెడాయ్ తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో డిబిఆర్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ హాల్లో ఈనెల 7వ తేదీ నుండి మూడు రోజుల పాటు ఆదివారం వరకు ప్రదర్శించిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్పో ప్రదర్శన విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తిరుపతిలో మరిన్ని స్టార్ హోటల్ లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని, అలాగే మంచి స్టార్ హోటల్ వచ్చి తిరుపతి మరింత వేగంగా అభివృద్ధి చెందుతున్నపుడు ఇలాంటి ప్రాపర్టీ ఎక్స్పో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం మరింత మంచిదన్నారు. ఈ మూడు రోజులు నిర్వహించిన క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్పో ద్వారా ప్రజలకు తిరుపతిలో సొంతిల్లు కల నెరవేర్చుకోవడంతోపాటుతో వివిధ రకాలైన అపార్ట్మెంట్లు ఫ్లాట్స్ , గృహాలకు సంబంధించిన రుణ సదుపాయాలు బ్యాంకులతోపాటు గృహపకరణాలకు సంబంధించి అన్ని రకాల స్టాల్స్ ను అందుబాటులోకి తీసుకురావడం చాలా శుభదాయకమన్నారు. నిర్మాణ రంగంలో ఆధునిక టెక్నాలజీతో కూడిన ఉత్పత్తులు, వివిధ గృహ సుందరీకరణ వస్తువులు, ప్లాట్లు, అపార్ట్మెంట్, రుణ సదుపాయాలు, ఆధునాతన వంటి వాటిని ఒకే వేదికపైకి తెచ్చి సుమారు 60 స్టాల్స్ తో ప్రజల కలలు సాకారం చేసే దిశగా కృషి చేసిన క్రెడాయ్ ప్రతినిధులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ చైర్మన్ గోపినాథ్, అధ్యక్షుడు రాంప్రసాద్ , రాష్ట్ర అధ్యక్షుడు భయాన శ్రీనివాసులు,క్రెడాయ్ కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యక్షుడు రాజేష్ బాబు, కోశాధికారి హరికృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీధర్రెడ్డి, మేనేజర్ మనోహర్, సభ్యులు పాల్గొన్నారు.

## తుడా నిధులు మంజూరు సరే! పర్యవేక్షణ లేక నిరుపయోగం






పానగల్‌లో తుడా నిధులతో నిర్మించిన మురుగునీటి కాలువ, ఎన్‌టిఆర్ పార్కు వద్ద మున్సిపాలిటి ఏర్పాటు చేసిన ఐ లవ్ యు బోర్డు

శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో అభివృద్ధికి నిదులు సాధనలో శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి ముందడుగు వేస్తున్నారు.కానీ ఆ నిధులు సక్రమంగా వినియోగించాల్సిన, ప్రజలకు ఉపయోగపడే పనులను ఎంపిక చేయాల్సిన తమ్ముళ్ళు పలుకుబడి కోసం ప్రయోజనం లేని చోట వినియోగానికి నిర్ణయం తీసుకొని నిధులు వృదా చేస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తిలో పలు చోట్ల రోడ్ల నిర్మాణం కాలువల నిర్మాణానికి రూ.1.5కోట్లు మంజూరు చేసినట్లు సమాచారం.అ పనులను ఎంపిక చేసి అస్మదీయులకు కాంట్రాక్టు పనులు అప్పగించారు. ఈ నేపధ్యంలో కొన్ని పెద్ద కాలువల నిర్మాణాలు నత్తనడకన సాగుతూ ప్రజా జీవనానికి అడ్డంకిగా మారింది. వర్షా కాలం తరుముకొస్తున్నా పనులుపూర్తి చేయాలే. కొన్ని చోట్ల అసలు పనులే ప్రారంభించలేదు. భూమి పూజలతోనే సరిపెట్టారు.ఇక పూర్తి చేసిన పనులనుపరిశీలిస్తే నిధులు వెచ్చించారు తప్ప వాటి వల్ల ఎవరికి ప్రయోజనమో అంతుపట్టడం లేదు. పట్టణ నడిబొడ్డులోని సినిమా వీధిలోనూ,అలాగే మార్కెట్ వద్ద ఉన్న కాలువలను తొలగించి కొత్త కాలువలను నిర్మించారు. కాలువల మీద శ్లాబులు వేసారు. మరి దానివల్ల ప్రయోజనమేమిటో 'తుడా ఇంజనీర్లకే' తెలియాలి. పాత నెల్లూరుబస్టాండు వద్ద జరుగుతున్న ప్రధాన కాలువ నిర్మాణం మూడు నెలల నుంచి జరుగుతూనే ఉంది.

### తుడా అధికారి పర్యవేక్షణ ఎక్కడ?

శ్రీకాళహస్తిలో అభివృద్ధికి తుడా నిధులను మంజూరు చేసారు. స్థానిక నాయకుల ప్రతిపాదనల మేరకు పనులు మంజూరు చేసారు. కొన్ని పనులను పూర్తి చేసారు.అయితే ఆ పనులు ఎవరి కోసం ఎవరి లబ్ధి కోసం చేసారో పాలకులు అధికారులకే ఎరుక. ఇక పానగల్‌లో ఓ లేన్‌లో మురుగునీటి కాలువలు రోడ్డు మంజూరు చేసారు. వివాదాల మధ్య మురుగు నీటి కాలువలు నిర్మించారు.ఈ కాలువ ఎవరి లబ్ధి కోసం నిర్మించారో తుడా ఇంజనీర్‌కే తెలియాలి.ఏ ఇళ్ల కోసం కాలువ నిర్మించదలచారో ఆ ఇళ్ళ వైపు కాకుండా రోడ్డుకు అవతల ఏర్పాటుచేసారు.సరే కాలువ నిర్మాణం పూర్తి చేసారు. కాలువ మధ్యలో రెండు విద్యుత్ స్థంభాలు. మరి మురుగునీరు ఎలా వెళ్ళాలో అధికారులకే ఎరుక.మరి ఇది ఏ ఇంజనీరింగ్ ప్రణాళికో తుడా ఇంజనీర్‌కే తెలియాలి.

### ఐలవ్‌యు శ్రీకాళహస్తికి ముహూర్తం కుదరలేదా?

ఇక శ్రీకాళహస్తి మున్సిపాలిటి శ్రీకాళహస్తి పట్టణాన్ని ఆకర్షణీయంగా భక్తుల్ని అకట్టుకునే రీతిలో ఎన్‌టిఆర్ పార్కు వద్ద 'ఐలవ్‌యుశ్రీకాళహస్తి' బోర్డును రూ.లక్షలు వెచ్చించి తయారు చేసారు.అయితే దానిని ప్రారంభించటానికి నెలలు తరబడిమూహూర్తమే ఖరారు కాలేదని తెలిసింది.పూల మొక్కలు కమ్ముకున్నా పట్టించుకునే సమయం మున్సిపల్ అధికారులకు కుదరలేదు.ఇలా పాలకుల ఉదాసీనత,అధికారుల నిర్లక్ష్యం వెరసి నిధులు దుర్వినియోగం అవుతుంది.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అంబేద్కర్ విగ్రహం

**గ్రామస్తుల సహకారంతో భారీగా నిర్మాణం**

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త :



స్వాతంత్రం రాక ముందు నుండి ఈ గ్రామానికి అంబేద్కర్ నగర్‌గా పెట్టాలనే ఉద్దేశం తో ఎంతో కాలంగా గ్రామస్తులు ఎదురుచూసిన సందర్భంలో ఎట్టికేలకు గత నాలుగు నెలల నుండి గ్రామానికి అంబేద్కర్ నగర్ గా భారీగా హోర్డింగ్ తయారుచేసి గ్రామస్తులందరి సహాయంతో భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసిన విషయం విధితమే. ఈ నేప థ్యంలో ఈ నెల 15వ తేదీన భారీగా విగ్రహాన్ని ప్రారంభించి గ్రామ మంతా వనభోజనా కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామ స్తులు భారీగా ఏర్పాట్లను చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్ ఎస్ రోడ్డులోనికోర్టు ప్రక్కనే భారీగా కల సేకరణ చేసి విగ్ర హాన్ని, అంబేద్కర్‌నగర్‌బోర్డుఏర్పాటు చేసి ఈనెల 15న రంగరంగ వైభవంగాప్రారంభిస్తున్నట్లుగ్రామస్తులు తెలియజేశారు.

## వృద్ధ ఆశ్రమానికి ఆర్థిక సాయం




చిట్వేలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండల పరిధిలోని తిమ్మాయపాళెం క్రాస్ వద్ద ఉన్న శ్రీశ్రీదత్తగిరి నారాయణ తపోవన అభయాంజనేయ స్వామి ఆశ్రమం వారు నిర్వహిస్తున్న వృద్ధ ఆశ్రమానికి ఆదివారం బుషారి హెల్పింగ్ హాండ్స్ (రెడీబుల్ )వికసిత ఫౌండేషన్" వారు 18 వేల రూపాయల ఆర్థిక సాయం అందించినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. తాము నిర్వహిస్తున్న సేవలను గుర్తించి ఆర్థికంగా చేయూతనిచ్చిన సంబంధిత ఫౌండేషన్ వారికి భగవంతుడు మేలు చేయాలని కోరుకున్నట్లు ఆశ్రమ నిర్వాహకురాలు నాగేశ్వరమ్మ తెలిపారు.కార్యక్రమంలో గురువులు పెద్దలు రేణుకమ్మ, ప్రసాద్ యాదవ్ చిన్నపరాజు, భూపతి రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా అధ్యక్షుడుగా దిలీప్ కుమార్



చిట్వేలి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ చిట్వేలి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులుగా మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన యన్నారు దిలీప్ కుమార్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.రాష్ట్ర మరియు జిల్లా కిసాన్ మోర్చా ఇచ్చిన ఆదేశాలను అనుసరించి అన్నమయ్య జిల్లా ఇంఛార్జి తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా యన్నారు దిలీప్ మాట్లాడుతూ మండల పరిధిలోని కార్మికులకు,కర్షకులకు, రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి పార్టీని సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గత పది సంవత్సరాలుగా పార్టీకి నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు తొంబొరపు సుబ్బారాయుడు,ఆకేపాటి వెంకటరెడ్డి ,వాకచర్ల సుబ్బారావు,రాటకొండ చంద్రశేఖర్,కామిశెట్టి లక్ష్మి ్మ ,కోటగుడ్డం నిర్మలానంద లక్ష్మి ్మ, కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, బాబు ఆచారి,శంకరయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హాస్పిటల్ చంద్రన్న మృతి

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



కుప్పం పట్టణం విజయలక్ష్మిరోడ్డుకు చెందిన కుప్పంలో 'హాస్పిటల్ చంద్రన్న'గా పేరుపొందిన చంద్రశేఖర్ ఆదివారం గుండెపోటుతో మృతి చెం దారు. ఆడికృతిక సందర్భంగా తిరుత్తణిలోని శ్రీ సుబ్రమణ్యస్వామి ఆల యంకు వెళ్లి వస్తుండగా హఠాత్తుగా చంద్రశేఖర్‌కు గుండెపోటు రావడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం పలమనేరు ఆస్పత్రికి తరలించగా ఆయన మృతి చెందారు. హాస్పిటల్ చంద్రన్న ఈఏడాది మార్చి 31న వి.కోట ప్రభుత్వఆస్పత్రిలో పదవీ విరమణ చేశారు. ఈయన మృతి పట్ల ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, పలువురు నేతలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## పోగొట్టుకున్న ఐఫోన్‌ను గుర్తించిన తిరుపతి పోలీసులు

**- ఆటోను ట్రేస్ చేసి రూ.73,000 విలువైన ఫోన్‌ను బాధితురాలికి అప్పగింత**

తిరుపతి క్రైమ్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

ఆదమరిచి ఆటోలు పోగొట్టుకున్న విలువైన ఫోనుని తిరుపతి కామండ్ కంట్రోల్ పోలీసులు సమన్వయంతో సీసీ పుటేజ్ ఆధారంగా ఆటోను ఛేదించి ఆదివారం బాధితులకు అప్పగించారు. రష్యాలో మెడిసిన్ చదువుతున్న బెంగళూరుకు చెందిన విద్యార్థిని ఎస్. సుమలత రెడ్డి తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ నుంచి భవానీనగర్ సర్కిల్ వరకు ఆటోలో ప్రయాణించి అక్కడ దిగారు. అనంతరం తాను ప్రయాణించిన ఆటోలో రూ.73,000 విలువైన ఐ ఫోన్ 15 ప్రోను మరిచిపోయినట్లు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు.సమాచారం అందిన వెంటనే తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆధ్వర్యం లోని కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితురాలు ప్రయాణించిన మార్గంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. అనంతరం ఆమె ప్రయాణించిన ఆటోను గుర్తించారు.సీసీటీవీ ద్వారా గుర్తించిన ఆటో రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా ఆటో డ్రైవర్ వివరాలను సేకరించి, వెంకటయ్యను పోలీసులు సంప్రదించారు. పోలీసుల సమాచారంతో ఆటోను తనిఖీ చేసిన డ్రైవర్ అందులో ఐఫోన్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఐఫోన్‌ను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తీసుకురావాలని పోలీసులు సూచించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సీఐ రామచంద్ర రెడ్డిసమక్షంలో రూ.73,000 విలువైన ఐ ఫోన్‌ని బాధితురాలు సుమలత రెడ్డికి సురక్షితంగా తిరిగి అప్పగించారు.

## పర్యావరణ పరిరక్షణకు తిరుపతి పోలీసుల చొరవ

**- మాన్సూన్ ప్లాంటేషన్ ప్రోగ్రామ్-2026లో భాగంగా 350 మొక్కల నాటే కార్యక్రమం**



తిరుపతి క్రైమ్, ఆగస్టు 9, ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ఆదివారం సుమారు 350 మొక్కలు నాటి వాటికి నీరుని అందించారు. ఇందులో భాగంగా అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జీవకోన జీవలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తిరుపతి డీఎస్పీ మార్గదర్శకత్వంలో అలిపిరి పోలీస్ స్టేషన్ సీఐ రామకిషోర్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీవాణి, పోలీసు సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజల సమన్వయంతో 250 మొక్కలను నాటారు. అదేవిధంగా ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలచేను రోడ్డులో పోలీసు సిబ్బంది 100 మొక్కలను నాటారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు తిరుపతి సబ్ డివిజన్ పోలీసు అధికారుల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మొత్తం 350 మొక్కలను నాటారు. నాటిన మొక్కలను స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది సమన్వయంతో సంరక్షిస్తూ, వాటి ఎదుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ సూచించారు.

## ఘనంగా నటుడు మహేష్‌బాబు జన్మదినవేడుకలు

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



ప్రముఖ సినీనటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలను మహేష్‌బాబు అభిమాన సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిరుపేదలకు అన్నదానం జరిపారు. బధిర పాఠశాలలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పంచారు. ఆదివారం రాత్రి కంగుంది గ్రామంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సంతోష్, యువరాజ్, గిరి, శేషుతో పాటు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- కడ పి.డి. వికాస్ మర్మత్**

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



కుప్పం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ ఎస్) కార్యక్రమంను సోమవారం కుప్పంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం మండల కార్యాలయంలో ఉదయం 10.30గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకుప్రజలనుంచినేరుగా వినతులు స్వీకరించడం జరుగుతుం దన్నారు. నియోజకవర్గప్రజలుఈఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలని కోరారు.

## అటవీశాఖచే 13వేల సీడ్‌బాల్స్ చల్లే కార్యక్రమం

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త




కుప్పం ప్రాంతంలో పచ్చదనం పెంపుకై సిఎం చంద్రబాబు నాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అటవీ శాఖ అధ ్వర్యంలో ఆదివారం నడిమూరు అటవీ ప్రాంతంలో 13వేల సీడ్‌బాల్స్ చల్లే కార్యక్రమాన్ని చేపట్టారు. కుప్పం లయన్స్ క్లబ్, కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల సహకారంతో సీడ్‌బాల్స్‌ను అటవీ ప్రాంతంలో చల్లారు. కార్యక్రమంలో డిఆర్వో సమీర్ బాషా, ఎఫ్‌బిఒ శరణ్‌కుమార్, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, అధ్యక్షుడు పిజి సెల్వం, ఉపాధ్యక్షుడు సు బ్రమణ్యం, సభ్యుడు ఏకాంబరం, మాజీ సర్పంచ్ సంతోష్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీదశమేశ్వరి అమ్మవారి కళ్యాణోత్సవం

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని చెక్కునత్తం పంచాయతీ బాబునగర్‌లో నెలకొన్న శ్రీదశమేశ్వరి అమ్మవారి కళ్యాణోత్సవంను సోమవారం సాయంత్రం 7గంటలకు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, గ్రామస్తులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## పంటలపై ఆగని గజరాజుల దాడులు

రామకుప్పం, ఆగస్టు 9ప్రభాతవార్త



మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటలపై 16 ఏనుగుల గుంపు దాడులు కొనసాగుతున్నాయి. గాంధీ నగర్, మొద్దులవంక గ్రామాలోల రైతులు శ్రీనివాసులు, గీత, శ్రీనివాసులుకు చెందిన వరిపంటను ధ్వంసం చేశాయి. మొద్దులవంక గ్రామంలో సురేష్‌రెడ్డికి చెందిన బొప్పాయి తోటను నేలకూల్చాయి. ఏనుగుల సంచారం అధికంగా ఉండడంతో రైతులు పంట పొలాల వైపు వెళ్లేందుకు భయాందోళనలకు గురవుతున్నారు. అటవీశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఏనుగుల దాడుల నివారణకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కాగా ఆదివారం రాత్రి చీకటిపడే సమయానికి ఏనుగులు ఆవులకుప్పం అటవీ ప్రాంతంలో మకాం వేశాయి.

## ఇంటింటికీ సంక్షేమం సిఎం చంద్రబాబుకే సాధ్యం

రామకుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించడం సిఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాలపై ప్రజలకు కరపత్రాలు పంచారు. కుప్పంలో పరిశ్రమలు వచ్చాయని తద్వారా యువతకు ఉద్యోగాలు ఇక్కడే లభిస్తాయన్నారు. కార్యక్రమంలో నేతలు సీతాపతి, రవిరెడ్డి, టివి రవి, పద్మనాభరెడ్డి, అల్లిశీను, బాలరాజు, సుబ్రి, అవినాష్‌రెడ్డి, బాలకృష్ణ, మంజునాథ్, చాన్‌బాషా, దినేష్, సుబ్రమణ్యం, అలివేలు మంగమ్మ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

రామకుప్పం,ఆగస్టు 9 ప్రభాతవార్త

మహిళలు స్వయంసహాయక సంఘాల రుణాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని మాజీ మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి కోరారు. ఆదివారం బందార్లపల్లిలో జరిగిన విఒల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆగిపోయిన సంఘాలను మరలా పునరుద్ధరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకులకు తిరిగి చెల్లించని నగదు జమ చేసేలా చూడాలన్నారు. సమావేశంలో సిసి మాసన్న, నేతలు కోదండరెడ్డి, సుబ్రమణ్యం, మండల సమాఖ్య అధ్యక్షురాలుతులసి,రెడ్డెమ్మ,సంఘమిత్రలురామచంద్ర, వసంత, రఫీ, రాధ, తరుణ్, పల్లవి పాల్గొన్నారు.

## చిరుధాన్యాలే ప్రజలకు ఆరోగ్య రహస్యం

**- పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ**



శాంతిపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త

చిరుధాన్యాలే ప్రజలకు ఆరోగ్య రహస్యం అని మిల్లెట్‌మ్యాన్ పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ పేర్కొన్నారు. ఆది వారం సిఎం చంద్రబాబు నా యుడు సూచనలతో స్థానిక శ్రీ బాలాజీ కళ్యాణ మండపంలో ఆరోగ్యవంతమైన కుప్పం..స ్వర్ణకుప్పం, కుప్పం మిల్లెట్ రివైవల్ ప్రాజెక్ట్‌లో భాగంగా చిరుధాన్యాలతో ఆరోగ్య అవగాహన కార్యక్రమంను కడ, కుప్పం మార్కెట్ కమిటీ, విశ్వాసం ఫౌండేషన్, ఎపిసిఎన్‌ఎఫ్, బంగారుకుటుంబాలు టీమ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంకు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఖాదర్ వలీ హాజరై ప్రసంగించారు. చిరుధాన్యాలు, సహజ ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై తన పరిశోధనలు, మార్గదర్శకత్వం మరియు ప్రజా అవగాహన కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. చిరుధాన్యాలతో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి వ్యాధులను నియంత్రించవచ్చని సూచించారు. కుప్పం మిల్లెట్ రివైవల్ ప్రాజెక్టులో రైతులు, మహిళలు, యువత, విద్యాసంస్థలు, వైద్యనిపుణులు, వ్యాపారులు అందరూ కలిసి సమాజాన్ని ఒకే వేదికపై తీసుకువచ్చి ఆరోగ్యవంతమైన స్వర్ణకుప్పం నిర్మాణం లక్ష్యంగా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, డైరెక్టర్లు హరినాథరెడ్డి, శ్యామలమ్మ, ఉయ్యాల జయరాంరెడ్డి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుప్పంలో పోటాపోటీగా ర్యాలీలకు పిలుపు

**- విజయోత్సవ ర్యాలీకి తెదేపా.. నిరసన ర్యాలీకి వైకాపా !!**

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలో సోమవారం నాడు అధికార తెలుగుదేశం పార్టీ ఓ పక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో పక్క పోటాపోటీగా ర్యాలీలకు పిలుపునిచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండేళ్ల పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ స్థానిక ఎన్టీఆర్ కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమంకు నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. మరో పక్క డిఎస్సీ2025లో అక్రమాలు జరిగాయని అందుకు నిరసనగా సోమవారం కుప్పంలో ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టాలని వైఎస్సార్సీ శ్రేణులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టి ర్యాలీకి పిలుపునిచ్చారు. కాగా కుప్పంలో 30 పోలీస్ యాక్ట్ ఉన్న నేపథ్యంలో వైఎస్సార్సీ నేతల ర్యాలీకి పోలీసులు అనుమతి ఇవ్వలేదని తెలిసింది. ఏది ఏమైనా సోమవారం కుప్పంలో ఏం జరుగుతుందోననే ఉత ్కంఠత నెలకొంది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## చిత్తూరు రూపురేఖలు మార్చిన ఘనత ఎమ్మెల్యే గురజాలదే

**- 32వ డివిజన్ అధ్యక్షురాలు హేమావతి**

చిత్తూరురూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామిలను సైతం ప్రజా సంక్షేమం కోసంముఖ్యమంత్రినారాచంద్ర బాబు నాయుడు అమలుపరు స్తున్నారని 32వ డివిజన్ అధ్యక్షు రాలు హేమావతి తెలిపారు. ఆదివారం చిత్తూరు నగర పరిధిలోని 32వ డివిజన్‌లో టిడిపి అధిష్టానం పిలుపు మేరకు, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ నేతృత్వంలో రెండేళ్ల కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటి ప్రచారాన్ని హేమావతి చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును స్ఫూర్తిగా తీసుకొని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ముందంజలో నిలుపుతున్నారనీ 110 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన చిత్తూరులో ఎన్నడూ జరగని రీతిలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో శాసన సభ్యులు రోడ్ల విస్తరణ చేపట్టడానికి భయపడ్డారనీ, అయితే గురజాల జగన్‌మోహన్ ప్రజల అండతో ధైర్యంగా విస్తరణ పనులు చేపట్టి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు, ప్రజల ఇబ్బందులను పరిష్కరించారన్నారు. డివిజన్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, అలాగే స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు త్రిమూర్తినాయుడు, రవికుమార్, భార్గవ్, హర్షవర్ధన్, బాబు, పండు, మహిళానేతలు మదర్, విజయ, రోజా, సోనీ, సరిత, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో తాటి చెట్లు ప్రముఖ పాత్ర

చిత్తూరురూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:




తాటి చెట్లు ఆహారాన్ని అందించడం లోను పర్యావరణాన్ని కాపాడడం లోను ప్రముఖపాత్ర వహిస్తుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు హెచ్ అరుణశివప్రసాద్ తెలిపారు. ఆదివారం చిత్తూరు మండలం లక్ష్మాంబపురం నందు జనవిజ్ఞాన వేదిక, నేచర్ లవర్స్ అసోసియేషన్ సంయుక్తంగా జాతీయ రహదారికి ఇరువైపులా దాదాపు ఒక కిలోమీటరు మేర 200పైగా తాటి టెంకలను నాటారు. తాటి చెట్లను నరుకుతున్నారు కానీ నాటడం లేదని, తాటి చెట్టులోని ప్రతిభాగం మానవాళికి ఉపయోగపడుతుందని, స్థిరమైన గ్రామీణ వనరులను సమకూర్చడంలో ప్రసిద్ధి చెందిన ఒక కీలకమైన వృక్షమని, భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా పర్యావరణ విభాగం కన్వీనర్ సుధాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నేచర్ లవర్స్ అసోసియేషన్ నేచర్ మురళీ, జనవిజ్ఞాన వేదిక సభ్యులు విజయకుమార్, నేచర్ లవర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, విజయకుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాణిపాకంలో సహస్ర ఘటాభిషేకం

కాణిపాకం, ఆగస్టు 9 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా విస్తారంగా వర్షాలు కుంవాలని, సంమృద్ధిగా పంలు పండి ప్రజలు సంతోషంగా వుండాలని కోరుతూ పండితుల సూచనతో కాణిపాకం దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాయలంలో సోమవారం ఉదయం సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో సోమవారం ఉదయం 8 గంటల నుండి స్వామివారికి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ 1008 బిందెల పవిత్ర జలంతో అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు, ఆలయ ఉభయదారులు, గ్రామస్థులు ఈకార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ,ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

**ప్రదోషకాల పూజ** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాయలంలో సోమవారం ప్రదోషకాల పూజలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఆలయంలో ప్రదోషకాలంలో జరిగే ఈపవిత్ర పూజలో భక్తులు టిక్కెట్ చెల్లించి పాల్గొనవచ్చునని తెలిపారు.

## నెల రోజులైనా మంచినీటి సమస్యకు కన్పించని పరిష్కారం

**- పాదయాత్రలో జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు ఫైర్**

చిత్తూరుహెల్త్, ఆగస్టు 9 ప్రభాతవార్త:



చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో మంచినీరు సరఫరా చేసే బోర్ చెడిపోయి నెల రోజులు అవుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోలేదని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర సిపిఐ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రశాంత్ నగర్ కాలనీలో పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంచినీటి బోర్ సమస్యను జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు దృష్టికి తీసుకువచ్చారు. ఒక నెల రోజులుగా ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఏ ఒక్కరు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రశాంత్‌నగర్‌లో చెడిపోయిన బోర్‌ను సత్వరం మరమ్మత్తు చేయకుంటే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ పాదయాత్రలో సిపిఐ నాయకులు కె.శివారెడ్డి, మణి, విసి గోపినాథ్, దాసరిచంద్ర, విజయగౌరి, కె.రమాదేవి, ఎస్.జయలక్ష్మి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో జిల్లా బృందం పంటల పరిశీలన

యాదమరి, ఆగస్టు 9 ప్రభాతవార్త:



తీవ్ర వర్షాభా పరిస్థితుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావంను సమర్థవంతంగా ఎదుర్కొని రైతులకు మేలు చేయడానికి ఎల్‌నినో జిల్లా బృందం యాదమరి మండలం మోర్ధానపల్లి, మజరా కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్, సైంటిస్ట్ డాక్టర్ ఎ.రామకృష్ణారావు, చితఊర్తూరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ హారతి, ఎస్వీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ తిరుమలరెడ్డి, బోధనా సిబ్బంది ప్రశాంతి, షబానా, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దీపలు సంయుక్తంగా కలిసి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకృష్ణారావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంటలను రైతులు ఎలా సంరక్షించుకోవాలో వివరించారు. పంట వాడిపోయినట్లైతే యూరియా 2 శాతం(20 గ్రాముల నీటికి) పిచికారా చేయడం వల్ల 20 రోజుల వరకు పంటను సంరక్షించుకోవచ్చునన్నారు. అలాగే వర్షాభావ పరిస్థితుల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా వున్నప్పుడు వేరుసెనగ పంటలో రసం పీల్చే పురుగులు ఆశించి నష్టం కలిగిస్తున్నాయని, వాటి నివారణకు పురుగుల మందులు పిచికారి చేయకుండానే పసుపు రంగు జిగురు అట్టలు, నీలి రంగు జిగురు అట్టలు ఎకరాకి 25 నుండి 50 పెట్టుకోవాలని, ఆకు తినే గొంగళి పురుగులు నివారణకు లింగాకర్షణ బట్టలు ఎకరానికి పది చెప్పున పొలంలలో పెట్టుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారి సంస్థ సిబ్బంది పార్వతి, సరిత, రైతు సేవా కేంద్రం, విఎఎ యాస్మిన్, రైతులు , ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు చిత్రపటంకు పాలాభిషేకం

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



కురబ కులస్తుల సంక్షేమంకు సిఎం చంద్రబాబునాయుడు చర్యలు చేపట్టారని సంఘ నేతలు కాంతారావు, రెడ్డి ప్రసాద్, లక్ష్మణ్, శ్రీరాములు, నాగభూషణం, రాజ గోపాల్, రామచంద్ర, విశ్వనాథన్, సంతోష్, లీలా వెంకటేష్ తదితరులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కురబ కమ్యూనిటీ హాలు వద్ద నియోజకవర ్గంలోని కురబ కులస్తులు సమావేశం అయ్యారు. ఈసందర్భంగా కమ్యూనిటీహాలుకు సిఎం చంద్రబాబు 1.25కోట్లు మంజూరు చేయడంతో సిఎం చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. అనంతరం నూతన కురబ కులస్తుల సంఘం కమిటీ ఏర్పాటు అంశంపై చర్చించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, మంజునాథ్, బీరేష్, వేలు, సుబ్రమణ్యం, మోహన్, సంతోష్, కురబ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట ఎస్సీ గురుకులాన్ని పునరుద్ధరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాం

**- విశ్రాంత ఐపిఎస్ అధికారి సునీల్‌కుమార్**



**కోట, ఆగస్టు 9 ప్రభాతవార్త** కోటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఐపిఎస్ విశ్రాంత అధికారి సునీల్‌కుమార్ స్పష్టంచేశారు. ఆదివారం కోటలోని గురుకులం వద్ద ఆయన విలేఖరులతో మాట్లాడారు. 1987లో స్థాపించిన ఈ గురుకులంలో వేలాది మంది దళిత విద్యార్థులు చదువుకున్నారని చెప్పారు. అయితే ఎక్స్‌లెన్స్ సెంటర్ పేరుతో గురుకులాన్ని మూసివేయడం, ఇక్కడి విద్యార్థులను వివిధ ప్రాంతాలకు అర్ధాంతరంగా తరలించడం బాధాకరమన్నారు. ఎక్స్‌లెన్స్ సెంటర్‌కు తాము వ్యతిరేకం కాదన్నారు. అయితే ఎన్నో భవనాలు ఖాళీగా ఉన్నాయని, ఆ భవనాల్లో ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన దళిత విద్యార్థుల చదువులు అయోమయంలో పడ్డాయన్నారు. గురుకులాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు వివిధ వేదికలపై తమ గళాన్ని ప్రభుత్వానికి వినిపిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మీజూరు మాధవ్, పాల మల్లికార్జున్, పనబాక హేమంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి ఎస్సై పవన్‌కుమార్



**కోట, ఆగస్టు 9 ప్రభాతవార్త** సమాజంలో ఆటో కార్మికులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని ఎస్సై పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని విద్యానగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కోట ఎస్సై పవన్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు మద్యం సేవించకుండా ఆటోలను నడపాలని సూచించారు. ప్రయాణికులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు. రవాణా శాఖ నిబంధనలను ఆటోడ్రైవర్లు పాటించాలని కోరారు. ఆటోలకు అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలని సూచించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రసాద్, భాస్కర్, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోలాహాలంగా మేకపాటి శాంతి కుమారి జన్మదిన వేడుకలు

**- జన్మదిన కేక్‌ను కట్ చేసిన మేకపాటి శాంతి కుమారి - అంబరాన్నంటిన జన్మదిన సంబరాలు**





**ఉదయగిరి, ఆగస్టు 9, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఎంఎస్‌కే యువసేన ఆధ్వర్యంలో మేకపాటి శాంతి కుమారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతి కుమారి జన్మదిన వేడుకలు ఉదయగిరిలో ఎంఎస్‌కే యువసేన ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయగిరి ట్యాంకు బండి నుండి బైక్‌లతో డిజే సౌండ్లతో బాణసంచా పేలుస్తూ మేకపాటి శాంతి కుమారి జిందాబాద్ శేఖర్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ఆమె ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎస్‌కే యువసేన ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను మేకపాటి శాంతికుమారి కట్ చేశారు. అనంతరం కట్ చేసిన కేక్‌ను మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి తినిపించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, ఆంజనేయులురెడ్డి, జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు దుశ్శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మేకపాటి శాంతికుమారి జన్మదినం సందర్భంగా ఎంఎస్‌కే యువసన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఎంతో మంది యువత పాల్గొని రక్తదానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ ఇంతటి జన సమూహం మధ్య తన జన్మదిన వేడుకలను ఏర్పాటు చేసినటువంటి యువతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన కోసం ముందుకు వచ్చి రక్తదానాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఎంతో మంది ప్రాణాలను రక్తం ఇచ్చి కాపాడవచ్చని ఆ రక్తాన్ని ఇచ్చినటువంటి యువతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తన జన్మదిన వేడుకలకు దూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రతి ఒక్క అన్న తమ్ముళ్లకు అక్కచెల్లెమ్మలకు శ్రేయోభిలాషులకు కూటమి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్లో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో మేకపాటి శాంతి కుమారిని ఎంఎస్‌కే యువసేన సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 20 బస్తాల పి.డి.ఎస్ రేషన్ బియ్యం స్వాధీనం



**గూడూరు రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త** గూడూరు మండలంలోని చిల్లకూరు సెంటర్ వద్ద చౌటపాళెం గ్రామానికి చెందిన వెంపులేటి వెంకటేశ్వర్లు కుమారుడు బాలకిషోర్ (37) తన ఆటో (గ్రీన్ కలర్ బజాజ్ మెగా సిఎన్‌జి ఆటో)లో అక్రమంగా రవాణా చేస్తున్న 20 బస్తాల పిడిఎస్ రేషన్ బియ్యం (మొత్తం 1000 కేజీలు/1 టన్ను)ను గూడూరు రూరల్ పోలీసులు, రెవిన్యూ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు రేషన్ బియ్యాన్ని కేజీ 16రూపాయల చొప్పున కొనుగోలు చేసి, నెల్లూరు ముత్తుకూరు రోడ్డువద్ద ఉన్న రైస్ మిల్లులో ఎక్కువధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు విద్యుత్ భవన్‌లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు 0861-2320427 నెంబర్‌లో నిర్వహించబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు. అలాగే, ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి ప్రతి సోమవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు 8977716661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ రాఘవేంద్రం కోరారు.

## ఉనికి కోసమే వైసిపి రిలేనిరాహారదీక్షలు

**మెగా డిఎస్సిలో ఎటువంటి అవకతవకలు లేవు**
**టిడిపి టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు**



**బుచ్చి ఆగస్టు 9 ప్రభాతవార్త** ఉనికి కోసమే వైసిపి రిలే నిరాహారదీక్షలు చేస్తుందని టిడిపి టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు ఈ విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పది నెల క్రితం డిఎస్సి లో 16వేల పైచిలుకు టీచర్ ఉద్యోగాలు ఇస్తు ఇప్పుడు వైసిపి నాయకులు డిఎస్సిలో అవకతవకలు జరిగాయంటు రిలేనిరాహారదీక్షలు చేయడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. డిఎస్సి అంటే (డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటి) అభ్యర్థుల ఎంపికలో డిఎస్సి కమిటీలో డిఈఓ..ఎంఈఓ..ఉపాధ్యాయ సంఘాలు నాయకులు ఉంటారు.ప్రతి సర్టిఫికెట్టు పూర్తి స్థాయిలో పరిశీలిస్తారు ..ఎటువంటి అవకతవకలు జరిగేందుకు అవకాశం ఉండదు. గత వైసిపి ప్రభుత్వం 2023లో స్పోర్ట్స్ కోటాలోని ఉద్యోగం ఇవ్వాలని జీవో నెంబర్ 77 ప్రవేశపెట్టడం జరిగింది.ప్రస్తుతం వైసిపి నాయకులు స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయని గగ్గోలు పెట్టడంలో అంతర్యామేమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏది చేసిన ఎంతో పారదర్శకంగా చేస్తారని ఆయన స్పష్టం చేశారు. సంఏం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ప్రతి సారి పెద్దఎత్తున టీచర్‌పోస్టులు ఇచ్చారు. ఆయన ఇచ్చినన్ని ఉపాధ్యాయ పోస్టులు ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేదని అన్నారు. మీరు చేస్తున్న రిలేనిరాహారదీక్షల్లో ఒక్క బాధితుడు అయినా ఉన్నాడా అని ఆయన ప్రశ్నించారు.అనంతరం టిడిపి బీసీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఎ.వి శేషయ్య మాట్లాడుతూ వైసిపి పక్కదారి పట్టించేందుకే వైసిపి రిలేనిరాహారదీక్ష చేస్తుందని విమర్శించారు. 16 వేల మందికి పైగా ఉద్యోగాలు వచ్చి అందరు సంతోషంగా ఉంటే మీరు ఇప్పుడు రిలేనిరాహారదీక్షలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అనంతరం క్లష్టర్ ఇంచార్జి విజయ రామానాయుడు మాట్లాడుతూ నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనలు చేస్తే ప్రధానమంత్రి నరేంద్రమోడీ పూర్తి స్థాయిలో విచారించి కేంద్ర విద్యాశాఖ మంత్రి చేత రాజీనామా చేయించారా. అలాగే రాష్ట్రంలో చేయాలని వైసిపి నాయకులు వేసిన ఎత్తుగడ ఇది అని ఆయన విమర్శించారు. మెగా డిఎస్సి నియామకాలు జరిగిన అనంతరం ఒక్క విద్యార్థి అయినా ఆందోళన చేశాడా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి నాయకులు రిలే నిరాహారదీక్షలు పెట్టి ప్రజలు మభ్యపెట్టాలని చూశారని విమర్శించారు. వైసిపి నాయకుల మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని విమర్శించారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఎ.వి శేషయ్య గౌరవాధ్యక్షులు బంగుటూరు మల్లికార్జునరెడ్డి,క్లష్టర్ ఇంచార్జి విజయ రామానాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు బత్తల హరికృష్ణ, దుగ్గిరెడ్డి హరినాథ్,ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భూ సమస్యలకు పరిష్కారమేదీ?

**- రెవెన్యూ యంత్రాంగం సాగు బడిలో ఉన్న భూములను పరిశీలించి పట్టాలు మంజూరు చేయాలి**
**- పేరుకుపోతున్న భూ సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి - భూ సమస్యలపై ప్రత్యేక కథనం**





**నెల్లూరు,ఆగస్టు9, ప్రభాతవార్త- అగ్రికల్చర్** నెల్లూరు జిల్లాలో భూ సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కా రానికి నోచుకోక రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని కోల్పోవడమే కాకుండా ఆశించిన స్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో విసిగి వేసారి పోతున్నారు. వ్యవసాయాన్ని దైవంగా భావించి, ఆ వృత్తి ద్వారా జీవనాధారం పొందుతున్న రైతులు అధికారుల అశ్రద్ధపై అసహనంతో రగిలిపోతున్నారు. 2023లో 22ఏలో చేర్చిన భూములు మూడేళ్లు దాటుతున్నప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక కూడా పరిష్కారం కాక రైతులు లబోదిబోమంటున్నారు. ఇది స్వయంగా రైతులు చేసుకున్నది కాదు. మారుతున్న ప్రభుత్వాలు దేశానికి అన్నం పెట్టే రైతన్నను పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయకుండా నయవంచనకు గురిచేస్తున్నాయి. తమ భూములను 22ఏ నుంచి తొలగించమని, ఎంతోకాలంగా పట్టా కలిగి సాగులో ఉన్న భూములు సైతం ప్రభుత్వ భూములుగా మారాయని, వాటిని సమగ్రంగా పరిశీలించి ఆ భూములకు పట్టాలు మంజూరు చేయమని జిల్లా వ్యాప్తంగా వేలాది మంది రైతులు కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మా మొరాలకించమని మూడేళ్లుగా మొత్తుకుంటున్నారు. జిల్లాలో అధికారులకు వకింత కూడా కనికరం కలగని పరిస్థితులు నెలకొన్నాయి. కలెక్టర్ కార్యాలయానికి 75 శాతం భూ సమస్యలపైనే ప్రజలు అగ్రభాగాన అర్జీలు సమర్పిస్తున్నప్పటికీ వాటి పరిష్కారానికి అధికారులు మొగ్గు చూపకపోవడం పట్ల రైతుల్లో నిరాశ నిస్పృహలు పెరుగుతున్నాయి. రెవెన్యూ శాఖలో వీఆర్వో స్థాయి నుంచి ఆర్డీవో స్థాయి వరకు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయిన భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రతి స్థాయిలో ఉద్యోగ సంఘాలు ఉండడంతో పై స్థాయి అధికారులు ఎవరినీ తీవ్ర స్థాయిలో ఆదేశించలేని పరిస్థితులు అడ్డంకిగా మారుతున్నాయి. క్రింది స్థాయిలో ఉన్న అధికారులకు భూ సమస్యలు స్వయంగా పరిష్కరించమని అధికారాలు బదలాయించామని, అయినా పరిష్కారం కావడం లేదని అసహనం వ్యక్తం చేయడం ఉన్నతాధికారుల వంతైంది. ఉదాహరణకు ములుమూడి గ్రామ పరిధిలో ఉన్న కొమ్మరపూడికి చెందిన 60 ఎకరాల దళితులకు చెందిన భూములు గత మూడేళ్లుగా ప్రభుత్వ భూములుగా నమోదయి ఉన్నాయి. రైతులు అనేకమార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ వాటికి పరిష్కారమే లేదు. అదే గ్రామంలో 2012 నుండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు యధావిధిగా మాకు పాస్ పుస్తకాలు మంజూరు చేయమని కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారులు కనికరించడం లేదు. రూరల్ మండలం దేవరపాలెం పరిధిలో ఉన్న కొండ్లపూడి దళితులకు చెందిన 6 ఎకరాల 15 సెంట్ల భూమి, ఒక్కొక్కరికి 20 సెంట్లు, 10 సెంట్లు ఉన్న వ్యవసాయ భూమికి రెవిన్యూ యంత్రాంగం పరిష్కారం చూపకపోవడంతో ఆ భూములు అలాగే మిగిలి ఉన్నాయి. ఇదేమని రైతులు అధికారులకు మొరపెట్టుకుంటే పరిశీలించి అసైన్మెంట్ కమిటీలో పెట్టి పరిష్కారం చూపుతామని సమాధానం ఇస్తున్నారు. అసైన్మెంట్ కమిటీ సమావేశం అంటేనే రాజకీయాలతో ముడిపడి ఉంది. ఆ భూములకు సంబంధించిన రైతులు తమకు అనుకూలంగా ఉన్నారంటేనే ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే అసైన్మెంట్ కు ఆమోదం తెలుపుతారు. లేదంటే ఆ రైతుల పని గోవిందా. ఏళ్ల తరబడి ఇలాంటి భూములకు మోక్షం లభించకపోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి తీవ్రంగా నష్టపోతున్నారు. సాగు చేసుకుంటున్న భూములకు హక్కు కల్పించి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తే వాటి ద్వారా రుణాలు పొంది వ్యవసాయాన్ని సులభతరం చేసుకునే వీలుంది. వరి, మిరప, పత్తి లాంటి పంటలు అధిక స్థాయిలో పండించడం ద్వారా జాతీయస్థాయిలో స్థూల ఉత్పత్తి పెరిగి తద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించే వెసులుబాటు కలుగుతుంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న పాలిట 22 ఏ, ప్రభుత్వ భూములుగా నమోదు కావడం శాపంగా మారిన నేపథ్యంలో రైతులకు కొంత ఆర్థిక భారం తగ్గించే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లాంటి పథకాలు దూరం కావడంతో సాగు బడిలో ఉన్న రైతులు వ్యవసాయం దండగ అనే నిర్ణయానికి వస్తున్నారు. నష్టాలు చవి చూడడంతో వ్యవసాయం పట్ల కొంత విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చిత్తశుద్ధితో కృషి చేసి రైతుల సమస్యలను తీర్చేందుకు రెవిన్యూ యంత్రాంగంతో కూడిన కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన పరిశీలించి వ్యవసాయ భూములకు పట్టాలు, పాస్ పుస్తకాలు మంజూరు చేసి రైతులను అన్ని విధాల ఆదుకోవాల్సి ఉంది.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**- రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే మేయర్‌గా ఉన్నా- నగర మేయర్ దేవరకొండ సుజాత**
**- గిరిజన బిడ్డలందరూ విద్యలో రాణించాలని పిలుపు**
**- గిరిజన సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**
**- ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి**






**నెల్లూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులు, అవకాశాల వల్లే తాను గిరిజన మహిళగా నగర మేయర్‌గా ఉన్నానని నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నెల్లూరు నగరంలోని బీవీ నగర్ లో గల గిరిజన భవన్‌లో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నగర మేయర్ దేవరకొండ సుజాత, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, ఐటీడీఏ పీఓ సుజాత, గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ దేవరకొండ సుజాత మాట్లాడుతూ తాను కూడా గిరిజన మహిళనేనని, గిరిజనుల సమస్యలను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఆధార్ కార్డు తదితర సమస్యల కోసం గిరిజనులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధికి సంబంధించి ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. గిరిజనులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, తన పరిధిలో లేని సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పేదరికాన్ని అధిగమించాలంటే విద్యే ప్రధాన మార్గమని మేయర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలలు కూడా ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్య ద్వారా గిరిజన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో గౌరవంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదలు, గిరిజనుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సమాజంలో చిట్టచివరి స్థానంలో ఉన్న గిరిజనులకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. గిరిజనుల జీవనోపాధికి గతంలో మత్స్యశాఖ ద్వారా చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో గిరిజనుల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన సొసైటీలను తిరిగి బలోపేతం చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాశాతం పెరగాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. గిరిజన సంఘాలన్నీ విడివిడిగా కాకుండా ఒక జేఏసీగా ఏర్పడి ప్రతి 15 రోజులకు లేదా నెలకు ఒకసారి సమావేశమై సమస్యలపై ఉమ్మడిగా కృషి చేయాలని సన్నపరెడ్డి సురేష్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఉన్నతాధికారులను కలిసి జూనియర్ కాలేజీలు, విద్యా, మౌలిక వసతులు సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొండ ప్రాంత గిరిజనులతో సమానంగా మైదాన ప్రాంత గిరిజనులకు కూడా న్యాయం జరగాల్సినఅవసరం ఉందన్నారు. మైదానప్రాంత గిరిజనులకు ఐటీడీఏ నిధులు తగిన స్థాయిలో అందేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగే సమయంలో మైదాన ప్రాంతాల నుంచి గిరిజన ఎమ్మెల్యే స్థానాలు పెరిగే అవకాశం ఉందని, అందుకు గిరిజనులు రాజకీయంగా సిద్ధంగా ఉండాలని అన్నారు. గిరిజనుల హక్కులు, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ఒక సోదరుడిగా, భాగస్వామిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గిరిజన సంఘాల నాయకులు పలు సమస్యలను నేతల దృష్టికి తీసుకువచ్చారు.

## డీఎస్సీలో జరిగిన అక్రమాలు నిరసిస్తూ భారీ ర్యాలీ నేడు



**కోవూరు, ఆగస్టు 9ప్రభాతవార్త :** డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట మండలంలో సోమవారం ఉదయం 9 గంటలకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కోవూరు వైసీపీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఇందుకూరుపేటలోని వైసీపీ నాయకులు గునపాటి సురేష్‌రెడ్డి నివాసం వద్ద నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన నేతలు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ఇది ముళ్లపొద కాదు.. ఆరోగ్య కేంద్రమే



**కోవూరు, ఆగస్టు 9ప్రభాతవార్త :** గత ప్రభుత్వ పాలనలో ప్రతి సచివాలయం పరిధిలో ఆరోగ్యకేంద్రం ఉండాలనే ఉద్దేశంతో మండలం గంగవరం గ్రామంలో ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసి బేస్‌మెంట్ వరకు కట్టారు. అనంతరం ప్రభుత్వం మారిపోవడంతో గత రెండేళ్లుగా దీనిని పటించుకునే నాధుడే కరువయ్యారు. ప్రస్తుతం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అయినా దీనిపై ప్రత్యేక చొరవ చూపి దీనిని పూర్తి చేసి గంగవరం గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆరోగ్యవంతమైన ఎముకలు చురుకైన కీళ్ల కోసం మెడికవర్ హాస్పిటల్ వాకథాన్




**నెల్లూరు,ఆగస్టు9, ప్రభాతవార్త- వైద్యం:** ఇండియన్ బోన్ అండ్ జాయింట్ వీక్ (ఆగస్టు 4 10, 2026) సందర్భంగా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఆర్థోపెడిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం హెల్తీబోన్స్ అండ్ జాయింట్స్ వాకథాన్" నిర్వహించారు. ఈ వాకథాన్ నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ వద్ద ప్రారంభమై, బైపాస్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ వద్ద ముగిసింది. ఈసందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఎం.వి. సుధాకర్ మాట్లాడుతూ బలమైన ఎముకలు, చురుకైన కీళ్లు ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణానికి ఎంతో అవసరం. ఎముకలు, కీళ్ల ఆరోగ్యాన్ని చురుకుగా ఉంచడానికి నడక అత్యంత సులభమైన, ఉత్తమమైన వ్యాయామాలలో ఒకటి. మొబైల్, ఇతర డిజిటల్ పరికరాల వినియోగ సమయాన్ని తగ్గించి, ఆసమయాన్నినడక, శారీరక వ్యాయామానికి కేటాయిస్తేమంచి ఆరోగ్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు.మెడికవర్ హాస్పిటల్ సెంటర్‌హెడ్ పవన్ మాట్లాడుతూ రోజువారీ నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, నడకతో పాటు కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు కూడా అవసరమని తెలిపారు. మెడికవర్ ఆర్థోపెడిక్స్ విభాగంలో ప్రమాదాలు, క్లిష్టమైన ట్రామా చికిత్స, ఆర్థో స్కోపీ, స్పోర్ట్స్ మెడిసిన్, హిప్,మోకాలి కీళ్ల మార్పిడి, స్పైన్‌సర్జరీ, కార్టిలేజ్ రిపేర్, అధునాతన జాయింట్ ప్రిజర్వేషన్‌చికిత్సలకు అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానం, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. చిల్డ్రన్స్‌పార్క్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ప్రతిరోజూ నడకను జీవనశైలిలోభాగం చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.వాకథాన్ మెడికవర్ హాస్పిటల్ వద్ద బలమైన ఎముకలు చురుకైన కీళ్లు ఆరోగ్యవంతమైన భారతదేశం అనే సందేశంతో ముగిసింది. ఈవాకథాన్లో నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, మార్కెటింగ్ హెడ్ అనిల్, వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దోబీ ఘాట్ నిర్మించారు.. రూ. 5 లక్షలు నీళ్లలో పడేశారు

**- నేటికీ ఉపయోగపడని కోవూరు దోబీ ఘాట్**





**కోవూరు , ఆగస్టు 9ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని రజకులకు దుస్తులను పరిశుభ్రంగా చేసేందుకు గత ప్రభుత్వంలో రూ. 5 లక్షలు వ్యయం చేసి నాగలకట్ట సమీపంలో దోబీ ఘాట్ నిర్మించారు. ఈ దోబీ ఘాట్ నిర్మిస్తే తమ కష్టాలు తీరుతాయని రజకులు భావించినా అవి నేటికీ వారికి అందుబాటులోకి రాలేకున్నాయి. ఫలితంగా నానా అవస్థలు పడుతూ రజకులు దుస్తులను ఉతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. నియోజకవర్గంకు మండల కేంద్రమైన కోవూరులోని నాగలకట్టలో చోటు చేసుకుంది. గతంలో రూ. 5 లక్షల వ్యయంతో నాగలకట్ట ప్రాంతంలో దోబీ ఘాట్ నిర్మించాలని సంబంధిత పంచాయతీ శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపట్టారు. ఈ చేపట్టిన పనులు అసంపూర్తి దశలో ఉండడంతో అవి ఉపయోగపడలేకున్నాయి. ఈ దోబీ ఘాట్ నిర్మించిన ఇనుము పైపులు కూడా గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. దీనికితోడు ఈ దోబీ ఘాట్‌కు సంబంధించి ఒక గది ఏర్పాటు చేసి అందులో యంత్ర పరికరాలు ఏర్పాటు చేసినా ఈ గదితలుపు పగలకొట్టి ఆయంత్ర పరికరాన్నికూడా అపహరించుకుపోయారు. దీంతో ఎంతో సదుద్దేశంతో లక్షలాది రూపాయలు వ్యయం చేసి ఈ దోబీ ఘాట్ నిర్మాణంచేపట్టినా నేటికీ అదివారికి ఉపయోగపడుతున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించిన ఈ దోబీ ఘాట్ పనులు పూర్తి చేసి రజకులకు ఉపయోగపడేలా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రమాదకరంలో వేగూరు కాలువ బ్రిడ్జి

**- స్పందించకపోతే ఇబ్బందే..**





**కోవూరు , ఆగస్టు 9ప్రభాతవార్త :**నిత్యం ఈ దారి గుండా ప్రతి రోజూ వందలాది వాహనాలు ప్రయాణిస్తూనే ఉన్నాయి. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. గతంలో ఈ రహదారి గుండా రెండు నెలల పాటు పెన్నా బ్రిడ్జి మరమ్మతుల కారణంగా భారీ వాహనాలు అన్నీ ఈ రహదారి గుండా ప్రయాణించాయి. దీంతో ఈ కాలువ బ్రిడ్జికి పలుచోట్ల రంధ్రాలు పడి కూలే స్థితికి చేరుకుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ బ్రిడ్జి నిర్మాణం కనీసం మరమ్మతులు చేయకపోతే కోవూరు నుంచి నెల్లూరు వైపుకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుంది. దీనికి తోడు నిత్యం ఈ బ్రిడ్జి మీద వందలాది వాహనాలు వెళ్తున్నాయి. ఏ సమయంలోనైనా భారీ వాహనం ఈ బ్రిడ్జి మీద వెళ్లి మరమ్మతులకు గురైతే బ్రిడ్జి కూడా కూలే పరిస్థితి ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ బ్రిడ్జిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణిని కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి



**కావలి, ఆగస్టు 9, ప్రభాత వార్త** వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని వైసీపీ కావలి నియోజకవర్గం ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలను చర్చించడం జరిగింది. బోగోలు మండలం మాజీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు కూడా పాల్గొని బోగోలు మండలంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతం గురించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలగురించి చర్చించి తాను ఎల్లవేళలా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిప్రతాప్‌కుమార్‌రెడ్డికి అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. బోగోలు మండలం ఎస్సీ సెల్‌అధ్యక్షులు సుందరరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు సాల్మన్ రాజు, కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సన్నీబోయిన ప్రసాద్ యాదవ్ తదితర వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## నేడే డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



**కావలి, ఆగస్టు 9, ప్రభాతవార్త** నేటి ఉదయం 12గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రయాణికులు తమసమస్యలు, సూచనలు 9959225643 నంబర్‌కు ఫోన్ చేసి తెలిపాలని, వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గత డయల్ యువర్ డీఎం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించామని తెలిపారు. తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మోగాయూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆత్మీయసమావేశం



**నెల్లూరు,ఆగస్టు9, ప్రభాతవార్త -విద్య** మోగాయూత్ ఫోర్స్ జిల్లా కన్వీనర్ మే కల ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక స్టోన్ హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో మోగా కుటంబ అభిమానుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోగా కుటుంబానికి చెందిన అభిమానులు అందరూ కలిసి నూతనంగా మోగాయూత్ ఫోర్స్ జిల్లా కన్వీనర్‌గా ఎంపికైన ప్రసాద్ యాదవ్‌ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన మోగాస్టార్ చిరంజీవి తనయ సుప్రియ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ పదవికి తనను ఎంపిక చేసేందుకు కృషిచేసిన రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, సీనియర్ మోగా అభిమానులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మోగా కుటుంబానికి చెందిన అందరూ అభిమానులను ఒకే తాటిపైకి తీసుకువచ్చి బలోపేతం చేసేందుకు కృసిచేస్తామని, ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అబిమానులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి, గుర్రం కిషోర్‌బాబు, సునీల్, గణేష్, షఫీ, వెంకటరమణ, కోవూరు ప్రదీప్‌కుమార్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# 'సైబర్' మాయలో సీనియర్ సిటిజన్లు!



## వయో వృద్ధులను మోసం చేస్తూ అందినంత దోచుకొంటున్న నేరగాళ్లు
## యేడాదిన్నరలో రూ.102 కోట్ల లూటీ
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్వాల్ సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సీనియర్ సిటిజన్లను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసుకోవడం పెరిగి పోతోంది. జంట నగరాలతో పాటు దే శ వ్యాప్తంగా వయో వృద్ధులను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తూ అందినంత దోచుకోవడం సాధా రణంగా మారింది. గడచిన 19 నెలల్లో గ్రేటర్ పరిధిలో 102.02 కోట్ల రూపాయలను వయో వృద్ధుల నుంచి సైబర్ నేరగాళ్లు కాజేశారంటే ఈ తరహా నేరాల పెరుగుదలను ఊహించుకోవచ్చు. ఇటువంటి నేరాలపట్ల వయో వృద్ధులు అప్ర మత్తంగా వుండాలని సిటీ కొత్వాల్ సజ్జన్నర్ హెచ్చ రించారు. నగర పరిధిలో 19 నెలల్లో సీని యర్ సిటిజన్లు మోసపోయిన ఘటనలకు సంబంధించి 403 కేసులు నమోదుకాగా వీటిపై పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ చేబట్టా రు. సీనియర్ సిటిజన్లను డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లు,అధిక వడ్డీ, బీమా వసతుల పేరిట మోసం చేస్తున్న ఘటనలు పెరిగాయి. ఒంటరి వృద్ధులను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేస్తు న్నారు. ఈ విషయంలో సైబర్ క్రైం పోలీసులు చర్యలు తీసుకుంటున్నా వయో వృద్ధులు నిరం తరం అప్రమత్తంగా వుండాలని, గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్‌లకు స్పందించవద్దని సిటీ కొత్వాల్ సజ్జన్నర్ కోరారు. సీనియర్ సిటిజన్లను మో సం చేస్తున్న ఘటనలతో పాటు ట్రేడింగ్ ఫ్రాడ్ కేసులు కూడా పెరగడం గమనార్హం. 2025 జనవరి నుంచి 2026 జులై నెలాఖరు వరకు 113 కేసులు నమోదు కాగా సైబర్ నేరగాళ్లు 55.88 కోట్ల రూపాయలను కాజేశారు. వాట్సాప్, టెలిగ్రాంలను వాడుతున్న నేరగాళ్లఇటువంటి మోసాలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం నకిలీ యాప్‌లను వాడుతూ మీకు దండిగా లాభాలు వచ్చాయని, బ్యాంకు ఖాతాల్లో ఇవి వున్నట్లు చూపుతారు. అయితే వాస్తవంలో నయాపైసా కూడా వుండదు. ఇక డిజిటల్ అరెస్టులకు సంబంధించి 69 కేసులు నమోదు కాగా 31.93 కోట్ల రూపాయలను బాధితులు పోగొట్టుకున్నారు. ఈ తరహా ఘటనల్లో వయో వృద్ధులతో పాటు సెలబ్రటీలు కూడా మోసపోవడం గమనార్హం. ఓటిపి కేసులకు సంబంధించి 115 కేసులు నమోదు కాగా నాలుగు కోట్ల 94 లక్షల రూపాయలను బాధితులు పోగొట్టుకున్నారు. ఇందులోనూ వయో వృద్ధులే ఎక్కువ మంది వున్నారు. దీంతో పాటు అధిక వడ్డీ ఇస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు 22 వెలుగు చూ డగా రెండు కోట్ల 79 లక్షల రూపాయలు బాధితులు పోగొట్టుకు న్నారు. సోషల్ మీడియా కేసులు ఏడు వెలుగుచూడగా 70 లక్షల 11 వేల రూపా యలు బాధితులు పోగొ ట్టుకున్నారు. మొత్తం మీద 2025లో వయోవృద్ధులు మోసపోయిన ఘటనలపై 285 కేసులు నమోదు కాగా 71.81 కోట్ల రూపాయలు పోగొట్టుకున్నారు. ఈ ఏడాది జులై వరకు 118 కేసుల్లో 30.20 కోట్ల రూపా యలు వృద్ధులు పోగొట్టుకున్నారు.

# సెల్‌ఫోన్ల చోరీల వెనుక వ్యవస్థీకృత అంతర్జాతీయ నేరగాళ్ల ముఠా

## ఢిల్లీ పోలీసుల విచారణలో వెల్లడయిన విస్తుపోయే వాస్తవాలు
## భారత్ నుంచి నేపాల్ మీదుగా విదేశాలకు విక్రయాలు
## సెల్‌ఫోన్లకు బదులు, విడిభాగాలుగా మార్చి అమ్మకాలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్ల చోరీ ముఠాల గురించి అందరికి తెలిసిందే. ప్రపం చంలోని అన్ని దేశాలలో సెల్‌ఫోన్లను దొం గిలించే నేరగాళ్లు వున్నారు. పోలీసులకు దొరక్కుండా వుండేందుకు ఒక చోట దొంగిలించే ఫోన్లను మరోచోట అమ్మడం గతంలో జరిగేది. అయి తే ఐఎంఎఐ ద్వారా ఫోన్లను గుర్తించడం మొదయ ల్యాక నేరగాళ్లు రూటుమార్చినట్లు తేలింది. ఢిల్లీలో పట్టుబడ్డ ఓ నేరగాళ్ల ముఠాను అక్కడి పో లీసులు విచారించిన సమయంలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూశాయి. 140 కోట్ల జనాభా కలిగిన భారత్‌లో సెల్‌ఫోన్ల విక్రయాలు భారీ గా వుండడంతో చోరీలు కూడా ఎక్కువగానే వుంటు న్నాయి. అయితే ఇంతకాలం సెల్‌ఫోన్లను దొంగి లించే ముఠాలు వాటిని సమీపంలోని మరో నేరగాళ్ల ముఠాలకు అమ్మేసేవి. వీటిని ఆ ము ఠాలు టోకుగా అమ్మేసేవి. కానీ కొన్ని నెలలుగా సెల్‌ఫోన్లను చోరీచేసే ముఠాలు ఇలా చేయడం లే దని ఢిల్లీపోలీసుల విచారణలో తేలింది. భారత్‌లో దొంగిలిస్తున్న ఫోన్లలో మెజారిటీ ఫోన్లను నేపాల్, బంగ్లాదేశ్ మీదుగా విదేశాలకు ముఖ్యం గా ఆఫ్రికా దేశాలకు తరలిస్తున్నట్లు తేలింది. ఇక విదేశాలకు తరలిపోతున్న ఫోన్లలో మెజారిటీ ఫోన్లను విడిభాగాలుగా మారుస్తున్నట్లు ఢిల్లీ పో లీసులు తేల్చారు. ఇందులో డిస్ ప్లేలకు వెయ్యి నుంచి 15 వేల రూపాయలు, మదర్ బోర్డులకు వెయ్యి రూపాయల నుంచి 25 వేల రూపా యలు కెమెరాలకు వెయ్యి నుంచి ఆరువేల రూపాయలు, బ్యాటరీలకువెయ్యి నుంచి ఆరువేల రూపాయలకు అమ్ముతున్నారు. ఇలా చేయడం వ ల్ల చోరీలకు గురయ్యే ఫోన్లు ఎప్పటికీ పట్టుబడే సమస్యే వుండదని దొంగలు భావిస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే ఖరీదైన, విలు వైన ఫోన్లను మాత్రం యధాతథంగా చోర్‌బజార్ లో పరిస్థితులను బట్టి మంచి ధరలకు అమ్ముతు న్నారు. భారత్‌లో చోరీ అయ్యేఫోన్లను ఇక్కడ అమ్మితే ఏదో ఒకరోజు పట్టుబడడం ఖాయంగా వుండడంతో ఆఫ్రికా దేశాలలో అమ్ముతున్నారని ఢిల్లీ పోలీసులు తేల్చారు. భారత్‌లో ఢిల్లీలో సె ల్‌ఫోన్లచోరీలుఎక్కువగా జరుగుతున్నాయని తేలింది. ఢిల్లీలో 2023లో మూడులక్షల 90 వేలు, 2024లో మూడు లక్షల 30 వేలు, 2025 లోరెండున్నర లక్షలవరకు ఫోన్లు చోరీ అయ్యా యి. కొంతకాలంగా పోలీసు నిఘా వుండడంతో చోరీలు తగ్గాయి. ఫోన్ల రికవరీ కూడా భారీ గానే పెరిగిందని ఢిల్లీ పోలీసులు చెబుతున్నారు.

# సిటీ సైబర్ క్రైం విభాగం పనితీరుపై అదనపు సిపి సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ సైబర్ క్రైం విభాగం పనితీరును నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఎం. శ్రీని వాస్ సమీక్షించారు. బషీర్‌బాగ్‌లోని ఈ విభాగం డిసిపి అరవింద్ బాబు ఆకస్మికంగా బదిలీ అయిన తరువాత అదనపు పోలీసు కమిషనర్ ఈ విభాగం బాధ్యతలను స్వయంగా చూస్తున్నారు. ఈ సందర్భంగా ఎసిపి శివమారుతి అదనపు సిపి శ్రీనివాస్‌కు స్వాగతం పలికారు. అనం తరం ఈ విభాగంలో పనిచేస్తున్న అధికారులతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సైబర్ క్రైం హెల్ప్ లైన్ 1930 పనితీరు ఎలా వుందనే దానిపై ఆరా తీశారు. బాధితులకు ఇక్కడి సిబ్బంది స్పందన ఎలా వుందనే దానిపైనా ఆరా తీశారు. సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల విచారణను వేగ వంతం చేయాలని,నేరగాళ్లను వీలైనంత త్వరలోనే పట్టుకోవాలని అదనపు సిపి శ్రీనివాస్ ఆదేశిం చారు. బాధితుల్లో భారీగా నష్టపోయిన కేసుల విచారణ మరింత వేగంగా పూర్తి చేయా లని, బాధితులకు వీలైనంత ఎక్కువ మొత్తం లభించేలా చూడాలని ఆయన ఆదేశించా రు. సైబర్ నేరగాళ్ల అరెస్టు, తదనంతరం వారిపై సాక్షా లు, ఆధారాల సేకరణ పక్కాగావుండాలని, నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడేలా చూ డాలని ఆయన ఆదేశిం చారు. సైబర్ నేరాల్లో బాధితులు పోగొట్టుకున్న నగదును జప్తు చేసే విషయంలో బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని ఆయన తెలిపారు. బ్యాంకులతో పాటు ఆర్థికసంస్థలతోనూ సమన్వయం చేసు కోవాలని ఆయన కోరారు. సైబర్ నేరగాళ్ల కొత్త మోసాలపై ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని అదనపు సిపి శ్రీనివాస్ కోరారు. పెండింగ్ కేసులను త్వరగా విచారించి కోర్టుల్లో దోషులకు శిక్షలు పడేలా చేయాలని ఆయన ఆదేశించారు.

# 14రోజుల్లో 40లక్షల గడపలకు టిడిపి

## జోరుగా సాగుతున్న ఇంటింటికీ టిడిపి
## మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు

**విజయవాడ.ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం - రెండేళ్ల నమ్మకం "కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా వివరించే ఈ కార్యక్రమం ఆది వారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. గడిచిన 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు 40.74 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలుసుకుని రికార్డు సృష్టించాయి. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.53 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఎన్నికల మేనిఫె స్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరును, ఇతర సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవం తంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో తప్పనిసరిగా పర్యటిం చాలని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ విజయాలను వివరించాలని స్పష్టం చేశారు. క్లస్టర్, మండల స్థాయి నాయకులను ఫోకస్ బూత్‌లకు అనుసంధానించి, సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో సమష్టిగా పాల్గొంటున్నారని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పటిష్ఠం చేయాలని టీడీపీ భావిస్తోంది.

# రూ.15వేల కోట్లకు ఎఫ్‌డిఐ పరిమితి పెంపు
## దేశంలోకి విదేశీ పెట్టుబడులు రూ.1.16 లక్షలకోట్ల డాలర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వాతావరణాన్ని మరింత మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనను పరిశీలిస్తోంది. కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం అవసరమయ్యే ఎఫ్‌డీఐ ప్రతిపాదనల పరిమితిని ప్రస్తుత రూ.5,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని సీసీఈఏలో కేంద్ర హోంమంత్రి, ఆర్థిక మంత్రి సహా పలువురు కీలక కేబినెట్ మంత్రులు సభ్యులుగా ఉంటారు. ప్రస్తుత ఎఫ్‌డీఐ విధానం ప్రకారం రూ.5,000 కోట్లకు మించిన విదేశీ ఈక్విటీ పెట్టుబడులు వచ్చే ప్రతిపాదనలను సీసీఈఏ పరిశీలనకు పంపాల్సి ఉంటుంది. ఈ పరిమితిలోపు ఉన్న ప్రతిపా దనలపై సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు నిర్ణయం తీసుకుంటాయి. సీసీఈఏ ఆమోదానికి సంబంధించిన ప్రస్తుత రూ.5,000 కోట్ల పరిమితి 2015 నవంబర్ నుంచి మారలేదు. గత కొన్నేళ్లలో పెట్టుబడుల పరిమాణం పెరగడం, ద్రవ్యోల్బణం, మారుతున్న ఆర్థిక పరిస్థితులు, వ్యాపార నిర్వహణను సులభతరం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాల నేపథ్యంలో ఈ పరిమితిని పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని అధికారి పేర్కొన్నారు.ఎఫ్‌డీఐకి సంబంధించి ప్రభుత్వ అనుమతి అవసరమయ్యే ప్రతిపాదనలకు సీసీఈఏ ఆమోద పరిమితిని పెంచాలని కార్య దర్శుల కమిటీ సమావేశంలోనూ సూచించినట్లు తెలిపారు. అయితే ఈ ప్రతిపాదన ప్రస్తుతం చర్చల దశలోనే ఉందని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడులను మరింత ఆకర్షించేందుకు డౌన్‌స్ట్రీమ్ లేదా పరోక్ష విదేశీ పెట్టుబడుల నిబంధనలను కూడా సడలించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. దేశీయ సంస్థకు విదేశీ పెట్టుబడుల కోసం ఇప్పటికే ప్రభుత్వ అనుమతి లభించి ఉంటే ఆ సంస్థ ద్వారా మరో భారతీయ కంపెనీలోకి వచ్చే పరోక్ష విదేశీ పెట్టుబడికి తాజాగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇవ్వాలని ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతి మార్గం లో ఉన్న రంగాల్లో ఎఫ్‌డీఐలు, అలాగే భారత్‌తో భూ సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు డౌన్‌స్ట్రీమ్ లేదా పరోక్ష విదేశీ పెట్టుబడుల విషయంలో ముందస్తు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. దేశంలోకి విదేశీ పెట్టుబ డులను ఆకర్షించేందుకు కేంద్రం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. 2000 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు భారత్‌లోకి వచ్చిన మొత్తం విదేశీ పెట్టుబడులు 1.16 లక్షల కోట్ల డాలర్లను దాటా యి. మారిషస్, సింగపూర్, అమెరికా, నెదర్లాండ్స్, జపాన్, బ్రిటన్, యూఏఈ తదితర దేశాలు భారత్‌లోకి పెట్టుబడులు పెట్టే ప్రధాన దేశాలుగా నిలిచాయి.

# హర్ముజ్ జలసంధి తెరిస్తే.. ఇరాన్‌తో అణు ఒప్పందంపై ట్రంప్ వెనక్కి..

**వాషింగ్టన్, ఆగస్టు 9:** ఇరాన్ హర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరిస్తే, ఆ దేశంతో కొత్తగా అధి కారిక అణు ఒప్పందం కుదుర్చుకోవాలన్న ప్రయ త్నాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విర మించుకునే అవకాశముందని చూచాయగా సం కేతాలిస్తోంది. పూర్తిస్థాయి, తుది అణు ఒప్పందం కోసం పట్టుబట్టడం కంటే ప్రపంచంలోని కీలక చమురు రవాణా మార్గాల్లో ఒకటైన హర్ముజ్ జలసంధిలో నౌకాయానాన్ని పునరుద్ధరించడానికే అమెరికా ప్రాధాన్యం ఇవ్వవచ్చని అమెరికా మీడియా కూడా పేర్కొంది. దీనిని ప్రాతిపదికగా చేసుకుని ఈ ప్రాంతంలో కొనసాగుతున్న సైనిక చర్యలను ముగించడం, ప్రస్తుత కాల్పుల విరమణను పొడిగించడం వంటి చర్యలకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధపడవచ్చని తెలిపింది.అమెరికా అధి కారులను ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపిన వివరాల ప్రకారం ఈ తరహా పరిణామానికి ట్రంప్ గత కొన్ని వారాలుగా రంగం సిద్ధం చేస్తున్నారు. ఇరాన్‌తో కొత్త అణు ఒప్పందం సాధించకుండానే చర్చల నుంచి తప్పుకోవచ్చని ఆయన తన సన్ని హిత ఉన్నతాధికారులకు వ్యక్తిగతంగా చెప్పినట్లు సమాచారం. హర్ముజ్ జలసంధిని తిరిగి తెర వాలంటే ఇరాన్ భారీగా షరతులు విధించినట్లు స మాచారం.ఇందులో బిలియన్ల డాలర్ల చెల్లింపులు, అమెరికా నౌకాదళ దిగ్బంధనానికి ముగింపు, ప్రాం తం నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ, ఆంక్షల ఎత్తివేత, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తుల విడుదల వంటి డిమాండ్లు ఉన్నాయి.ఈ డి మాండ్లతో వాషింగ్టన్‌కు దౌత్యపరమైన అవకాశాలు మరింత పరిమితమయ్యాయని తెలుస్తోంది. తక్షణ ఒప్పందం కంటే సుదీర్ఘకాలిక ఘర్షణకు ఇరాన్ సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయని తెలిపింది.కీలక అస్త్రంగా హర్ముజ్ఇరాన్, ఒమన్ మధ్య ఉన్న ఇరుకైన సముద్ర మార్గమే హర్ముజ్ జలసంధి. ప్రపంచ చమురు రవాణాలో ఇది అత్యంత కీలకమైన మార్గం. క్షిపణులు, డ్రోన్ల దాడులతో వాణిజ్య నౌకల రాకపోకలను ఇరాన్ అడ్డుకోవడంతో సరకు రవాణాలో జాప్యం ఏర్ప డింది. దీని ప్రభావం అంతర్జాతీయ మార్కెట్లపైనా



పడింది. ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్ ఈ జలమార్గాన్ని మూసివేసింది. అమెరికా యుద్ధనౌకలు, మిత్రదేశాల నౌకలు ఈ మార్గంలో ప్రయాణించేందుకు అనుమతించ బోమని స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ మార్గాన్ని ఉపయోగించే వాణిజ్య నౌకల నుంచి రుసుములు వసూలు చేసేందుకు కూడా ప్రయ త్నించింది.

# డ్రంకన్ డ్రైవ్‌లో 421 మంది పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** జంట నగరాలలో మందు బాబుల భరతం పట్టేందుకు డ్రంకన్ డ్రైవ్ దాడులు కొనసాగుతూనే వున్నాయి. శుక్రవారం, శనివారం రాత్రి వేళలో ట్రాఫిక్ పోలీసులు పలుచోట్ల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ దాడుల్లో మొత్తం 421 మంది మందు బాబులు ప ట్టుబడ్డారు. వీరిలో 344 మంది ద్విచక్ర వాహనదారులు, 37 మంది ఆటో డ్రైవర్లు, 40 మంది కార్లతో పాటు ఇతర వాహనాల డ్రైవర్లు వు న్నారు. పట్టుబడ్డ వారిలో 87 మంది 30 నుంచి 50 పాయింట్ల వరకు వుండగా 173 మంది 51 నుంచి 100 పాయింట్ల వరకు, 82 మంది 101 నుంచి 150 పాయింట్ల వరకు, 41 మంది 151 నుంచి 200 పాయింట్ల వరకు, 18 మంది 201 నుంచి 250 పాయింట్ల వరకు, 12 మంది 251 నుంచి 300 పాయింట్ల వరకు, ఎనిమిది 300 పాయింట్లకు మించి విపరీతంగా మద్యం సే వించినట్లు తేలింది. వీరికి కౌన్సిలింగ్ నిర్వహించిన తరువాత కోర్టుల్లో హాజరు పరుస్తారు. కోర్టులు వీరికి శిక్షలు విధిస్తాయని నగర జాయింట్ ట్రాఫిక్ పోలీసు కమిషనర్ జోయల్ దే విస్ మీడియాకు తెలిపారు. జంటనగరాలలో డ్రంకన్ డ్రైవ్ దాడు లు నిరంతరం కొనసాగుతాయని, వీటిని పూర్తి స్థాయిలో అరికడతామని ఆయ న వెల్లడించారు.

**సైబరాబాద్‌లో 311 మంది పట్టివేత**

ఇదిలావుండగా సైబరాబాద్ పరిధిలో 311 మందు బాబులు పట్టుబడ్డారు. వీరిలో 238 మంది ద్విచక్ర వాహనదారులు. 16మంది ఆటో డ్రై వర్లు, 56 మంది కార్ల డ్రైవర్లు వున్నారు. పట్టుబడ్డ వారిని నిబంధనల మేరకు కోర్టులో హాజరు పరుస్తామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు అదనపు డిసిపి నరేందర్ తెలిపారు.

## అమెరికాలో భాగస్వామి హత్య కేసు
## జర్మనీలో భారతీయుడి అరెస్ట్

**ఆరిజోనా, ఆగస్టు 9:** అమెరికాలోని అరిజోనా రాష్ట్రంలో తన భాగస్వామిని హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ భారతీయుడిని జర్మనీ పోలీసులు అరెస్ట్ చేశారు. భారత్‌కు పారిపోయేందుకు యూరప్ మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో వరుణ్ బచిగారిను జర్మన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అరిజోనా స్టేట్ యూనివర్సిటీ సమీ పంలో నివసించే 19 ఏళ్ల విద్యార్థిని జులిస్సా రూబీ కుటుంబ సభ్యులకు ఆమె నుంచి ఫోన్ స్పందనలు నిలిచిపోవడంతో పోలీసులను ఆశ్ర యించారు. దీంతో పోలీసులు ఆమె అపార్ట్ మెంట్‌కు వెళ్లి చూడగా అనుమానాస్పద పరిస్థి తుల్లో మృతదేహం కనిపించింది. రూబీ ఫోన్, క్రెడిట్ కార్డులను వరుణ్ తీసుకెళ్లాడని ఆమె కు టుంబ సభ్యులు ఆరోపించారు. అంతేకాకుండా ఆమె ఫోన్ నుంచే తల్లికి సందేశాలు పంపినట్లు కూడా వారు పోలీసులకు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు వరుణ్ టక్సన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హ్యూస్టన్‌కు పారిపోయినట్లు గుర్తిం చారు. అక్కడి నుంచి బెర్లిన్‌కు విమానంలో వెళ్లిన అతడు భారత్‌కు చేరుకునేందుకు ప్రయ త్నించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. అమెరికా ఫెడరల్ అధికారుల సహకారంతో జర్మనీ పోలీసులు వరుణ్ ఆచూకీని గుర్తించి అరెస్ట్ చేశారు. భారత్‌కు బయలుదేరే లోపే ఆతడిని పట్టుకోగలిగామని ఆరిజోనా పోలీసులు తెలిపారు.ప్రస్తుతం దర్యాప్తును వేగవంతం చేసినట్లు పోలీసులు తెలిపారు.



# సలహాదారులతో మొజ్తబా ఖమేనీ సమావేశం
## విడియో విడుదలచేసిన ఇరాన్ న్యూస్ ఏజెన్సీ

**టెహ్రాన్, ఆగస్టు 9:** ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఆచూకీ, ఆరోగ్య పరిస్థితిపై కొనసాగుతున్న ఉత్కంఠ మధ్య ఇరాన్ మీడియా ఓ చిన్న వీడియోను విడుదల చేసింది. ఇరాన్‌కు చెందిన మెహర్ న్యూస్ ఏజెన్సీ విడుదల చేసిన ఈ 12 సెకన్ల వీడియోలో మొజ్తబా ఖమేనీ తన సలహాదారులు, అధికారులతో సమావేశంలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అయితే ఈ వీడియో ఎప్పుడు చిత్రీకరించారనే వివరాలు వెల్లడిం చలేదు. వీడియోలో ఖమేనీ ఆరోగ్యంగా కనిపిం చడం గమనార్హం. అమెరికా, ఇరాన్ మధ్య కొన సాగుతున్న ఘర్షణ నేపథ్యంలో దేశ వ్యూహంపై అధికారులతో ఆయన చర్చిస్తున్నట్లు వీడియోను ఇరాన్ మీడియా వివరించింది. మొజ్తబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఇటీవల కొన్ని ఇజ్రాయెలీ మీడియా సంస్థలు కథ నాలు ప్రచురించాయి. కొన్ని నివేదికలు ఆయన పరిస్థితి మరింత విషమిస్తే కొద్ది రోజుల్లోనే మర ణించే అవకాశం ఉందని కూడా పేర్కొన్నాయి. అయితే ఈ వాదన లకు స్వతంత్రంగా ధృవీకరణ లభించలేదు. మరోవైపు ఇరాన్ మీడియా విడుదల చేసిన తాజా వీడియో ద్వారా ఖమేనీ ఆరోగ్యంపై వస్తున్న ఊహాగానాలను ఖండించే ప్రయత్నం చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. 56 ఏళ్ల మొజ్తబా ఖమేనీ చాలా కాలంగా బహి రంగంగా కనిపించకపోవడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది. ఇరాన్‌లో నాయకత్వ మార్పు అనంతరం కూడా ఆయన బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, ముఖ్యమైన సందర్భాల్లో ప్రజల ముందుకు రాకపోవడం కారణంగా ఆయన ఆరోగ్యంపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. అయితే భద్రతా కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదనే వాద నలు కూడా ఉన్నాయి. ఇరాన్ అధ్యక్షుడు మ సూద్ పెజెష్కియాన్ ఇటీవల మొజ్తబా ఖమేనీతో కమ్యూనికేట్ చేయడం ప్రస్తుతం చాలా కష్టంగా ఉందని వ్యాఖ్యానించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆయన నాయకత్వం దేశానికి బలాన్నిస్తోందని పెజెష్కియాన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ఇరాన్ ప్రభుత్వ వర్గాలు ఖమేనీ దేశ పరిపాలన, కీలక నిర్ణయాల్లో పాల్గొంటున్నారని గతంలో పేర్కొన్నాయి. ఇరాన్ ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం పెజెష్కియాన్, ఖమేనీని ఒక రహస్య ప్రదేశంలో కలిసినట్లు పేర్కొన్నారు. ఆ సమావేశం టెహ్రాన్‌లో జరిగినట్లు నివేదిక తెలిపింది. పెజెష్కియాన్‌ను కారు వెనుక సీటు లో ఉన్న వ్యక్తి వద్దకు తీసుకెళ్లారని, కారు అద్దాలు నల్లగా ఉండటంతో ఆయనను స్పష్టంగా చూడలేకపోయారని పేర్కొంది. ఆ వ్యక్తి తానే మొజ్తబా ఖమేనీ అని చెప్పుకున్నప్పటికీ, పెజెష్కియాన్‌కు పూర్తిగా నమ్మకం కలగలేదని నివేదిక పేర్కొంది. అయితే ఈ వివరాలు స్వతంత్రంగా ధృవీకరించలేదు.

# లైంగిక దాడి కేసులో దర్శకుడు షకీల్ నూరానీ అరెస్ట్



**ముంబయి, ఆగస్టు 9:** జోరూకా గులామ్ బడే దిల్‌వాలా వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన బాలీవుడ్ దర్శకుడు షకీల్ నూరానీని మాల్వాణి పోలీసులు అరెస్ట్ చేశారు. 33 ఏళ్ల మహిళా నటిపై అత్యాచారం, లైంగిక దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై కేసు నమోదైంది. అరెస్టు అనం తరం ఆయనను బోరివలి హాలిడే కోర్టులో హాజ రుపరచగాఈనెల 12 వరకు పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. సినిమా ప్రాజెక్టు పేరుతో ఇంటికి పిలిపించి సినిమా ప్రాజెక్టు గురించి చర్చించాలంటూ 33 ఏళ్ల నటిని మాల్వాణిలోని తన నివాసానికి నూరానీ పిలిపించినట్లు పోలీ సులు తెలిపారు. అక్కడ ఆమెకు మత్తు కలిగించే పదార్థం ఇచ్చి లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. అనంతరం తాను చిత్రీకరించినట్లు చెబుతున్న ఓ వీడియోను చూపించి బెదిరించారని పేర్కొంది.ఈ ఘటనపై మాల్వాణి పోలీసులు భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం 2016లో లోఖండ్వాలాలో జరిగిన ఓ అవార్డు కార్యక్రమంలో తొలిసారి నూరానీని కలిసింది. అప్పట్లో ఓ సినిమా ప్రాజెక్టులో పని విషయంలో తనను సంప్రదించాలని ఆయన సూచించినట్లు తెలిపింది. ఆ తర్వాత స్క్రిప్ట్ చదవడానికి మాల్వాణిలోని నూరానీ నివాసానికి వెళ్లిన సమయంలో ఆయన తనకు ఓ డ్రింక్ ఇచ్చారని, అది తాగిన తర్వాత స్పృహ కోల్పోయానని ఆమె ఆరోపించింది. తాను స్పృహలో లేని సమయం లో లైంగిక దాడికి పాల్పడ్డారని పేర్కొంది. తాను పోలీసులను ఆశ్రయించినా, కుటుంబ సభ్యులకు విషయం చెప్పినా వీడియోను బయటపెడ తానంటూ నూరానీ బెదిరించారని బాధితురాలు ఆరోపించింది. ఆ వీడియోను అడ్డుపెట్టుకుని పలుమార్లు తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. లైంగిక సంబంధాల అనంతరం నూరానీ తనకు పలుమార్లు గర్భని రోధక మాత్రలు ఇచ్చేవారని కూడా ఆరోపిం చింది.వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం కోరు తూ 2026లో ముంబైకి తిరిగి వచ్చిన అనం తరం ఆమె పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

# మక్కా ఒప్పందంలోకి ఈజిప్ట్ ప్రవేశం
## ఇరాన్ లేదా మరే దేశానికి వ్యతిరేకం కాదు : తుర్కియే



**రియాద్, ఆగస్టు 9:** సౌదీ అరేబియా, పాకిస్థాన్‌లతో చేసుకున్న మక్కా సమష్టి రక్షణ ఒప్పందం ఇరాన్ లేదా మరే ఇతర దేశానికి వ్యతిరేకం కాదని తుర్కియే స్పష్టం చేసింది. ఈ మేరకు తుర్కియే విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. తాము ఏ ఒక్క దేశాన్ని లక్ష్యంగా చేసుకోలేదని తమను తాము బలోపేతం చేసుకోవాలనే ఉద్దేశం తోనే ఒప్పందంపై సంతకం చేసినట్లు పేర్కొంది. ఇది ప్రాంతీయ స్థిరత్వం దిశగా వేసిన ఒక ముఖ్యమైన అడుగు అని వెల్లడించింది. సౌదీ అరేబియాలో నాటో తరహా భద్రతను ఏర్పాటు చేసుకోవాలన్న ఆలోచనతో పాక్, సౌదీ అరే బియా, తుర్కియే మక్కా సమష్టి రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఏ ఒక్క దేశంపై దాడి జరిగినా, అది మూడు దేశాలపై జరిగిన దాడిగానే పరిగణిస్తామని ఈ ఒప్పందం స్పష్టం చేస్తుంది. అటు మక్కా ఒప్పందంలో తాజాగా ఈజిప్ట్ కూడా చేరనున్నట్లు తుర్కియే విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతేకాకుండా ఈ కూటమి మరిం త విస్తరించే అవకాశం ఉందని భవిష్య త్తులో మరిన్ని దేశాలు తమతో చేతులు కలుపుతాయని భావిస్తున్నట్లు విశ్వాసం వ్యక్తం చేసింది. సౌదీ అరేబియాలోని పవిత్రనగరమైన మక్కాలో శుక్ర వారం జరిగింది.దీనిపై సౌదీ యువరాజు మహ మ్మద్ బిన్ సల్మాన్, తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంతకాలు చేశారు.

**ఏ దేశాన్ని ప్రత్యర్థిగా భావించం:**

'మక్కా సమష్టి రక్షణ ఒప్పందం' చమురు సం పన్న దేశమైన సౌదీ అరేబియా, అణుశక్తి కలిగిన పాకిస్థాన్, నాటోలో రెండు అతిపెద్ద సైన్యం, అలాగే వేగంగా అభివృద్ధి చెందుతున్న రక్షణ పరిశ్రమను కలిగి ఉన్న తుర్కియేలను ఒకచోట చేర్చింది. ప్రాంతీయ అనిశ్చితి, యుద్ధం వల్ల తలెత్తే ముప్పు లు వంటి కీలక విషయాల్లో ఈ ఒప్పందం ఆయా దేశాల మధ్య సహకారాన్ని, రక్షణ సామర్థ్యాన్ని బలేపేతం చేయనుంది' అని తుర్కియే విదేశాంగ మంత్రి హకాన్ ఫిడాన్ స్పష్టం చేశారు. అలాగే 'సమష్టి ముప్పును నిర్వచించేలా మేము ఏదీ లిఖితపూర్వకంగా లేదా ఒప్పంద రూపంలో నమోదు చేయలేదు. మాపై దాడి చేయని ఏ దేశమూ మాకు లక్ష్యం కాదు' అని ఫిడాన్ తెలిపారు.

మరికొన్ని దేశాలు కూడా ఈ ఒప్పందంలో చేరడానికి ఆసక్తి చూపాయని చెప్పారు.ఈ ఒప్పందం ప్రకారం.. మూడు దేశాల విదేశాంగ, రక్షణ మంత్రుల, అలాగే ఆయా దేశాల సైనిక అధిపతులు క్రమం తప్పకుండా కమిటీ సమా వేశాలు నిర్వహిస్తారు. అలాగే, సౌదీఅరేబియా కేంద్రంగా ఒక సచివాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తాయని ఫిడాన్ వెల్లడించారు.

# బాలికపై అత్యాచారంచేసిన నిందితుడి ఎన్‌కౌంటర్



**బులంద్‌షహర్, ఆగస్టు 9:** పన్నెండేళ్ల బాలికను అత్యా చారం చేసి హత్య చేసిన కేసు లో నిందితుడు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమ య్యాడు. ఉత్తర్‌ప్రదేశ్ లోని బులంద్‌షహర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు చోలా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫతేపూర్ జదౌన్‌కు చెం దిన మోనుగా పోలీసులు గుర్తించారు. అధికారుల వివరాల ప్రకారం స్థానిక గులాథీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చారు. వారిని ఆపేందుకు ప్రయత్నించగా విచక్షణార హితంగా కాల్పులు జరిపారు. ఈ క్రమంలో పోలీసులు ఎదురుకాల్పులు జరపడంతో మోను తీవ్రంగా గాయపడ్డాడు. ద్విచక్రవాహనంపై ఉన్న రెండో వ్యక్తి అప్రమత్తమై అక్కడి నుంచి పరా రయ్యాడు. గాయాలతో ఉన్న మోనును వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కాల్పుల్లో ఎస్ఐ సందీప్‌కుమార్, కానిస్టేబుల్ నరేంద్రకుమార్ గాయపడ్డారు. ఆగస్టు 1న జరిగిన బాలిక అత్యాచారం, హత్య కేసులో మోను ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇటీవలే అతడి ఆచూకీ కోసం డీఐజీ రూ.50 వేల రివార్డు ప్రకటించారు. పరారైన నిందితుడి కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

## కాసాతోట బాలికల గురుకులంలో సెంట్రల్ కిచెన్

### విద్యార్థులకు రుచికర,నాణ్యమైన భోజనం

తొట్టంబేడు, ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని కాసాతోటలో నిర్వహిస్తున్న సాంఘీక సంక్షేమ బాలికల గురుకులంలో ప్రభుత్వం సెంట్రల్ కిచెన్ ను మంజూరు చేసింది. దాంతోవిద్యార్థులకు కోరిన రుచికర, నాణ్యమైన వంటలతో పాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు లభిస్తున్నాయి. ఈ గురుకులం అభివృద్ధి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ గురుకులం 'పిఎం శ్రీ కింద' గురుకుల పాఠశాలగా ఎంపిక కావటంతో ఆధునిక కిచెన్ అందుబాటులోకి రావటంతో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించుటకు దారి సుగమం అయ్యింది. గురుకులంలో 650మంది బాలికలు ఉన్నారు. పదవతరగతి ఇంటర్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గతంలో ఈ గురుకులంలో భోజనం విషయంలో ఎన్నో విమర్శలు, ఆరోపణలు ఉండేవి. అయితే దళిత విద్యార్థుల భవిష్యత్తుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టారు. దాంతో భోజనాలు సకాలంలో అందించటంలో ఆలస్యం జరుగుతుండేది. ఈ కిచెన్‌కు పిఎంశ్రీ పథకం కింద రూ. 7.82లక్షలు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో చక్కటి కిచెన్‌ను రూపకల్పన చేసారు. వంటకు ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేసారు. స్టీమ్ కుకింగ్‌యూనిట్, ఇడ్లి కుకింగ్ మేకర్, చపాతి మేకింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. దాంతో వేడి వేడి ఇడ్లి తయారుకు అవకాశం లభించింది. ఒక్కసారి 250ఇ డ్లిలుతయారౌతున్నాయి. దాంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తయారౌతున్నాయి. ఇక గతంలో పూరి, చపాతి తయారికి సిబ్బందితోపాటు విద్యార్థులకు కూడా శ్రమించాల్సి వచ్చేది. సెంట్రల్ కిచెన్‌తో 'వివాహాబోజనంబు' అంటూ అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాధవి లత మాట్లాడుతూ గురుకులంలో సెంట్రలైజ్డ్ కిచెన్ అందుబాటులోకి వచ్చిన తరువాత ప్రతి రోజూ మెను ప్రకారంవిద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు అందిస్తున్నామని వివరించారు.

## శ్రీకాళహస్తిలో ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సమావేశాలు ప్రారంభం

శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త




కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తాము అనుకున్నది ఏదైనా సాధిస్తామని విర్రవీగుతున్న సమయంలో కార్మిక, విద్యార్థి, యువజన వర్గాల ఐక్య పోరాటాలతో దిగిరాక తప్పలేదని ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు పి. ప్రసాద్ అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తిలోని మహేష్ కళ్యాణ్ సదన్ లో ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ 3 రోజుల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు జి. భారతి.. అధ్యక్షతన జరిగిన సమావేశంలో "ఉద్యోగ, కార్మిక వర్గాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ప్రభావం కర్తవ్యం" అనే అంశంపై చర్చించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పి.ప్రసాద్ మాట్లాడుతూ, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువజనులు సాగించిన పోరాటాలు, అంతకుముందు కార్మికులు చేపట్టిన ఉద్యమాలే మోడీ ప్రభుత్వాన్ని మెడలు వంచాయని అన్నారు. "రాముడు పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి చివరికి రాముడి గుడినే మింగాలని చూసింది. రైతు వ్యతిరేక చట్టాలు, కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్లు, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధానాలపై ప్రజలు తిరుగుబాటు చేశారు. ఫలితంగా మోడీ, అమిత్ షాలు పార్లమెంటుకు కూడా రాలేని పరిస్థితి వచ్చింది" అని విమర్శించారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి, ఆశా, ఆటో, భవన నిర్మాణ కార్మికులుమరింత బలోపేతమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకు ప్రజల సమస్యలతో సంబంధం లేదని ఆరోపించారు. సత్యవేడు, శ్రీకాళహస్తిలో ప్రభుత్వ భూములున్నా పేదలకు పంచడం లేదని, ఆలయ కాంట్రాక్టు పనుల్లో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. కోకాకోలా కంపెనీకి నీళ్ల ఇచ్చి ప్రజలను విస్మరిస్తున్నారని దుయ్యబట్టారు. ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు పోలారి, ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తోందని అన్నారు. మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్ రంగ కార్మికులు రోడ్లపైకి వస్తున్నారని, ఐక్య పోరాటాలతోనే 40 ఏళ్లలో సాధించని విజయాలను 3 ఏళ్లలో సాధించామనిగుర్తు చేశారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు వి.ఆర్. జ్యోతి, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పాటూరి వెంకటరత్నంకూడా మాట్లాడారు. సమావేశంలో జాకీర్, పి. శోభ, జి. వెంకటరత్న, విజయ్ కుమార్, సుప్రియా, రాణి, మూర్తి, స్వరాజ్ లక్ష్మి, కె. లోకేష్, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీబిసి నూతన చైర్మన్ శ్రీధర్ వర్మకు సన్మానం

తిరుపతి, ఆగస్టు 9ప్రభాతవార్త:



టిటిడి వెంకటేశ్వర భక్తి ఛానల్ నూతన చైర్మన్‌గా నియమితులైన బి.శ్రీధర్ వర్మని ఆదివారం సాయంత్రం ఆయన ఇంట్లో తెలుగుయువత అధికార ప్రతినిధి రాగాల ఆనంద గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకేతో సన్మానించి దుశ్శాలువతో సత్కరించారు. తెలుగు దేశంపార్టీ స్థాపించిన పుట్టనుండి ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఎన్టీఆర్ రాజు కుమారుడుగా పార్టీపట్ల అంకితభావంతో శ్రీధర్ వర్మ పనిచేస్తున్నారన్నారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఎస్వీబీసీ చైర్మన్‌గా నియమించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ అధ్యక్షుడు గుర్రం బాల, టిఎన్ఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు బి వెంకటేష్ నాయుడు, రాఘవేంద్ర, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైల్వే సబ్‌వే నిర్మాణానికి రూ. 2.47 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం



పుత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :

పట్టణంలోని ద్రౌపది గుడి వద్ద గేట్ పుత్తూరుకు వెళ్లే మార్గంలో సబ్ వే నిర్మించడానికి చెన్నై డివిజన్ రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ కృషి వల్లే సబ్ వే నిర్మాణానికి అంచనా వ్యయాన్ని నిర్ణయించి రైల్వే అధికారులు ప్రతిపాదనలు సవరించి తుది ప్రణాళిక సిద్దం చేసినట్టు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి, టిడిపి నాయకులు డి.ఎన్.ఏలుమలై (అమ్ములు), పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్.ధనపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లుగా సబ్ వే నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చెన్నై రైల్వే అధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందించారని తెలిపారు. గేట్‌పుత్తూరులోని వేలాది మంది ప్రజలతో పాటు గోపాలకృష్ణాపురం, నేసనూరు, చౌటూరు, గంగమాంబాపురం తదితర గ్రామాల ప్రజలు తమ తమ ప్రాంతాల నుంచి పుత్తూరు పట్టణానికి రాకపోకలు సాగించేందుకు ఈ మార్గాన్ని వినియోగిస్తారని తెలిపారు. ఏళ్ల తరబడి వేలాది మంది ప్రజలు ప్రతి నిత్యం రైల్వే పట్టాలను దాటుకుని రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతూ వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలు దాటుతున్న సమయంలో కొంత మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో దశాబ్ధాల తరబడి నెలకొన్న ఈ సమస్యపై ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుంచి పట్టు విడవకుండా చెన్నై రైల్వే అధికారుల చుట్టూ తిరిగి ఎప్పటికపుడు వారితో సంప్రదింపులు జరపడం వల్ల సబ్ వే నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారని తెలిపారు. త్వరలోనే నిర్మాణాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్, వైస్‌చైర్మన్ యుగంధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి




ఏర్పేడు, ఆగస్టు 9 ప్రభాతవార్త

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర కార్యక్రమం సర్దార్ శివ కుమార్ అధ్యక్షతన ఆదివారం ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో ఉత్సాహంగా ప్రారంభమైంది. పాదయాత్రను రాస్ కార్యాలయం ఎదుట ఉన్న అంకమ్మ గుడి వద్ద నాయకులు హారతులతో ప్రారంభించారు. అనంతరం అంకమ్మ గుడి నుంచి పాపానాయుడుపేట బస్టాండ్ సర్కిల్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రాధాకృష్ణ పాల్గొని, పాదయాత్రలో భాగంగా ప్రజలను ఉద్దేశించి కామ్రేడ్ రాధాకృష్ణ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న అకృత్యాలు, దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఈ నెల 15 వరకు పాదయాత్రలు, 17 నుంచి 28 వరకు ప్రజాసంఘాల ప్రచార-ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు నదియా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, వైస్ మణి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, కార్తీక్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు చారులత, ఏర్పేడు మండల నాయకులు సత్యనారాయణ, మీరాన్ భాష, గోవర్ధన్, నారాయణ, పుష్పరాజ్, వరప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



రేణిగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో శరవేగంగా ముందుకు సాగుతోందని టీడీపీ రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా అన్నారు. 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి-సంక్షేమం' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రేణిగుంట పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఇంటింటికీ కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని మహబూబ్ బాషా తెలిపారు. వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో ఎమ్మెల్యే ముందుంటున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి కిరణ్, నాయకులు నాగేశ్వరరావు, ఈ. మురళి ముదిరాజ్, శివయ్య నాయుడు, నరసింహులు, గోపి యాదవ్, రమణ, మనీ, సంపత్, వేణు, బాబు, వెంకటేష్, చిన్నబాబు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేతలు

### డేవిడ్ అరకోణం టీం, రన్నర్స్ తిరుపతి డైనమోస్ టీం



రేణిగుంట ఆగస్టు 9 ప్రభాతవార్త

రేణిగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ ఫుట్ బాల్ గ్రౌండ్‌లో మూడు రోజులుగా జరుగుతున్న సౌత్ ఇండియన్ ఫుడ్ బాల్ టోర్నమెంట్ రసవత్తరంగా సాగింది. ఫైనల్స్ దక్కించుకున్న డేవిడ్ అరకోణం టీం విజేతగా నిలిచారు, తిరుపతి డైనమోస్ టీం రన్నర్స్ స్థానం దక్కించుకున్నారు. మొదటి బహుమతి 80000/ రూపాయలు, రన్నర్స్ టీంకు 50,000 బహుమతి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి మొదటి బహుమతి వైసిపి రేణిగుంట పట్టణ అధ్యక్షులు, జాప్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ బహుమతి ప్రధానం చేశారు. ద్వితీయ బహుమతి రన్నర్స్ గోపి, అర్జున్ గోపీలు తిరుపతి డైనమోస్ టీంకు బహుమతి ప్రధానం చేశారు. ఫుట్ బాల్ టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించిన కమిటీ మెంబర్లు మునిరత్నం, దేవ, సుధాకర్, విజయ్ కుమార్ రాజేష్ లను క్రీడాకారులు స్థానికులు అభినందించారు.

## పార్టీలు వేరైనా ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలి

### మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ



పెనగలూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:

పెనగలూరు మండలంలో రాజకీయ పార్టీలు వేరైనా తాము ప్రాతినిత్యం వహిస్తున్న ప్రాంతాల అభివృద్ధి కి నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తెలిపారు. ఆదివారం పెనగలూరు మండలంలోని కొండూరు గ్రామంలో ఓ ప్రవేట్ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు విచ్చేసారు. మాజీ ఎమ్మెల్యే ప్రభావతమ్మ ను ఆమె నివాసం లో నాగోతు రమేష్ నాయుడు కలిశారు. ఈ సందర్బంగా వారిద్దరూ ఆనాటి రాజకీయాలకు.. ఈనాటి రాజకీయాల మధ్య వ్యత్యాసం గురించి చర్చించుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ సమావేశం జరిగింది. జిల్లాలో చేయవలసిన అభివృద్ధి గురించి చర్చించి ప్రభావతమ్మ మాట్లాడుతూ రాజకీయాలు స్నేహపూర్వకంగా హుందాతనంగా చేయాలన్నారు. పార్టీలు వేరు అయినా ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొండూరు విజయ్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హిమగిరి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కోడూరు మల్లికార్జున, బిజెవై ఎం నాయకులు శివ, పవన్, చరణ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రశాంతంగా ఏపీ టెట్-2026

### ఐదో రోజు 92.51 శాతం మంది హాజరు

తిరుపతి విద్య ఆగష్టు 9 ప్రభాత వార్త



ఏపీ టెట్-2026 పరీక్షలు తిరుపతి జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు. ఐదో రోజు నిర్వహించిన పరీక్షలకు కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని చెప్పారు. మొత్తం 2,325 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించగా, 2,151 మంది హాజరయ్యారని, 174 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. దీంతో 92.51 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసినట్లు కేవీఎన్ కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పర్యవేక్షణ చేపట్టారని చెప్పారు. అన్ని కేంద్రాల్లో పరీక్షలు సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ఆదివారం తరగతులా..? విద్యార్థులపై ఒత్తిడా..!

### సెలవు రోజున తరగతులు నిర్వహించడంపై ఆగ్రహం..

### ఆకాశ్ ఫౌండేషన్ వద్ద వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆందోళన



తిరుపతి విద్య ఆగష్టు 9 ప్రభాత వార్త

సెలవు రోజైన ఆదివారం కూడా కళాశాలలో తరగతులు నిర్వహించడంపై వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విద్యార్థులకు విశ్రాంతి, కుటుంబంతో గడిపే సమయం లేకుండా నిరంతరం తరగతులు నిర్వహించడం వల్ల వారిపై ఒత్తిడి పెరుగుతోందని ఆరోపిస్తూ ఆకాశ్ ఫౌండేషన్ వద్ద ఆదివారం ఆందోళన చేపట్టింది. విద్యార్థి నాయకులు, విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని, అదే సమయంలో వారి మానసిక ప్రశాంతత, విశ్రాంతి, కుటుంబ అనుబంధానికి కూడా తగిన సమయం కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. వారానికి ఒకరోజైనా పూర్తిస్థాయిలో విశ్రాంతి లభించేలా చూడాల్సిన బాధ్యత కళాశాల యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు. ఆదివారం సెలవు రోజున కూడా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులపై అదనపు ఒత్తిడి పడుతోందని అన్నారు. విద్యార్థుల అభిప్రాయాలను, వారి ఇబ్బందులను కళాశాల యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై ఒత్తిడి పెంచే విధానాలను పునఃపరిశీలించి, ఆదివారం తరగతుల నిర్వహణను నిలిపివేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం వెంటనే స్పందించాలని, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తాలమంచి స్వరూప్, ఉపాధ్యక్షులు వెంకటరమణ, చరణ్‌తో పాటు పలువురు విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ అవకతవకలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం!

### సాయి మేఘన కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి: ఎస్ఎఫ్ఐ




తిరుపతి విద్య ఆగష్టు 9 ప్రభాత వార్త

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో అవకతవకల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై సాయి మేఘన ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం అత్యంత బాధాకరమని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పవిత్ర అన్నారు. సాయి మేఘన కుటుంబాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు పరామర్శించి, వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవిత్ర మాట్లాడుతూ నీట్ పరీక్షా విధానంలో జరుగుతున్న అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. పరీక్షల కోసం నిజాయితీగా సిద్ధమవుతున్న లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం దారుణమన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి విషాద ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆరోపించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల నిర్వహణలో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాయి మేఘన కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో ప్రశ్నాపత్రాల లీకేజీలకు తావులేకుండా పరీక్షా విధానంలో పూర్తి పారదర్శకత, భద్రత కల్పించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, సాయి మేఘన కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పవిత్ర స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవీంద్ర, నగర కమిటీ సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ విద్యకు దూరం: కష్టాలు కన్నీళ్లతో జీవితం

శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త



నేడు ముస్లిం సమాజంలో మన పూర్వికులైన ప్రవక్తల జీవితాలను తెలుసుకోలేక పోతున్నారని, దివ్యఖుర్ ఆన్ మొదటి పదమే ఖురాన్ చదవండి అంటూ ఆదేశిస్తుందని హైదరాబాదుకు చెందిన మత గురువు ముఫ్తి అహమ్మదుల్లా నిస్సార్ అన్నారు. ఇస్లాం మతం గురించి అవగాహన కల్గిస్తూ ఆయన శ్రీకాళహస్తికి వచ్చారు. ఆయన పట్టణంలోని ముఫ్తినయిం సాహెబ్ నిర్వహిస్తున్న ఆడపిల్లల మదరసాలోనూ, జామియా మస్జిద్‌లో వేలాది ముస్లింలకు హిత బోధ చేసారు. ఈ సందర్బంగా ఆయన వివరిస్తూ మనకు సామాజిక విద్యతో పాటు సంప్రదాయ విద్యను అభ్యసిం చాలన్నారు. మన మగబిడ్డకు 6 సంవత్సరాలు వస్తునే 'అరబ్బి మదరసాతో సంబంధం'కలపాలన్నారు. అలాగే ఆడబిడ్డలను నిస్వాన్‌లకు పంపాలన్నారు. ఇస్లాం మతం ఆడబిడ్డల ప్రాధాన్యతను వివరిస్తుందన్నారు. ఇక మగబిడ్డలను ముక్తబ్‌కు పంపాలన్నారు. మన బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు, పెద్ద పెద్ద కంపెనీల్లో కీలక వ్యక్తులు కావాలన్నారు. కానీ వీటితో పాటు సంప్రదాయ విద్యలలో ప్రవేశం ఉండాలన్నారు. నేడు మనం దివ్యఖుర్ఆన్ పఠనం మానేసాం. ఇక అల్లాహ్ ఆదేశించిన నమాజును గురించి పట్టించుకోము. మరి మనం ఎలా ప్రశాంతంగా ఉంటామని ప్రశ్నించారు. ఆయన పర్యటనను ముఫ్తినయిం సాహెబ్, జామి యా మస్ జిద్ పేష్ఇమాం మౌలానా హాఫీజే ఖుర్ రేహాన్, మహమ్మద్ అలి సాహెబ్‌లు పర్యవేక్షించారు.

## గ్రావెల్ అక్రమ రవాణా



తొట్టంబేడు, ఆగస్టు 9 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలం పొయ్యి పంచాయతీ పరిధిలోని రామానాయుడు గిరిజన కాలనీ నుంచి విచ్చల విడిగా గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాటిపర్తికి చెందిన ఓ చోట నాయకుడి కనుసన్నల్లో ఈ అక్రమ రవాణా జరుగుతోందని, ట్రాక్టర్లు, లారీలతో యథేచ్ఛగా గ్రావెల్ తరలిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు మౌనం వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణాను అడ్డుకోవాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కొలిక్కి వచ్చిన హత్యకేసు

శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి స్వర్ణముఖి ఆనకట్ట మీద ఇటీవల జరిగిన శివ (37) హత్యకేసును ఛేదించటంలో పోలీసులు తమ సత్తాచూపినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించిన మిస్టరిని ఛేధించినట్లు సమాచారం. హత్య జరిగిన తరువాత వరుసగా ధర్మరాజుల ఉత్సవాలు, ఆడికృత్తిక ఉత్సవాలు రావటంతో పోలీసులు బందోబస్తులకు సరిపోయారు. అయినా జిల్లా అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి ప్రత్యేక బృందాలను నియమించారు. మిస్టరి కేసులను ఛేదించటంలో నిష్ణాతులైన బృందాలు ఈ కేసుకు సంబంధించి నిందితులను అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

# పిల్లలతో స్నేహం



పిల్లల చలాకీగా ఉంటూనం! అలా కాకుంటే వారిని చలాకీగా ఉంటేటట్లు చేసి పని అమ్మలదే. వారిలో హుషారు కల్పించేటట్లు వ్యవహరిస్తే సరి. బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సి ందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి. తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవు తుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడా లన్నదీ వారికి తెలుస్తుంది. క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి. కొత్త స్నేహితులు పరిచయం అవు తుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సాను కూలంగా స్పందిం చాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయతిననంచమని చెప్పాలి. చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది. □

# ఉపవాసమే !

డైటింగ్ కోసమో, భక్తి పేరుతోనో అప్పుడప్పుడూ ఓ పూట అయినా ఉపవాసం చేస్తుంటాం. అలానే మన మానసిక ఆరోగ్యం కోసం వారంలో ఓ రోజు ఈ-ఉపవాసమూ చేయమంటున్నారు నిపుణులు. అసలేమిటిది? ఎందుకో తెలుసుకుందాం.

ఆ మధ్య మధ్యప్రదేశ్ బేగంగంజ్ ప్రాంతంలో కొందరు జైనులు.. పర్యూషణ్ పర్వ్ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజు డిజిటల్ ఫాస్టింగ్ చేశారు. ఆధ్మాత్మిక భావనలో గడిపేశారు. ఆత్మశుద్ధి చేసుకోగల గడం, ఆత్మ పరిశీలనకు అవకాశం కలగడంతోపాటు ఆధ్యాత్మికంగా తమను తాము మెరుగుపర్చుకోవడానికి అవకాశముంటుందని ఈ ప్రయోగం చేశారట.



**అసలేంటిది:** కొన్ని గంటలు లేదా ఓరోజు పూర్తిగా ఎలక్ట్రానిక్ వస్తువులు, గ్యాడ్జెట్లకు దూరంగా ఉండటమే ఈ-ఫాస్టింగ్! దీనివల్ల ఒత్తిడి అదుపులో ఉంటుంది. అశాంతి ఆమడ దూరం పారిపోతుంది. అందుకే, నెలలో కనీసం రెండు రోజులైనా దీన్నిపాటించాలి.

**ఏం చేద్దాం ...** ఈ ఫాస్టింగ్‌కు అలవాటు పడటం అంత సులువేం కాదు. ముందు మీ రోజువారీ అవసరాలేంటి? ఎలక్టానిక్ వస్తువులైన ఫోన్, ల్యాప్ టాప్, స్మార్ట్ వాచ్.. ఇలా ఏదీ లేకుండా ఉండగలమా లేదా? అన్నది గమనించుకోండి. దానికి కొన్ని రోజుల ముందు నుంచే చిన్నగా ఒక్కో అలవాటునీ తప్పించుకోండి. ఉదయం నిద్ర లేవడానికి గడియారంలోనే అలారం పెట్టండి. ఫోన్‌లో కాలక్షేపానికి వినియోగించే అనవసరమైన యాప్స్‌ను తొలగించండి.సామాజిక మాధ్యమ ఖాతాలను సైన్‌అవుట్ చేసేయండి.

**ప్రయోజనాలెన్నో..** నిద్రలేచిన వెంటనే ఫోన్ లేకుండా.. ఆరుబయట అందాలను ఆస్వాదించొచ్చు. నులివెచ్చని సూర్యోదయాన్ని చూస్తూ కాఫీ తాగుతూ ఉల్లాసంగా గడిపేయొచ్చు. చిన్న చిన్న స్ట్రెచ్‌లు, నడక, యోగాసనాలు ప్రయత్నిస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవచ్చు. ✦ ఆపై రోజువారీ ప్రణాళిక చేసుకోవడం, సకాలంలో పనులు పూర్తిచేయడం వంటివన్నీ చకచకా పూర్తయిపోతాయి. ✦ పత్రికలు, మ్యాగజీన్‌లు చదవండి. చుట్టుపక్కల వారితో మాట్లాడండి. ఇవన్నీ మీకో కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తాయి. అదీ లేదంటే ఆసక్తి ఉన్న మరో అంశంపై దృష్టిపెట్టండి. ✦ విరామమో, విశ్రాంతో అంటూ.. గ్యాడ్జెట్స్‌తో గడిపేసిన మీరు కుటుంబానికి తగిన సమయం కేటాయించి ఉండకపోవచ్చు. ఇందుకు ఈ టైమ్‌ని వాడండి. కలిసి భోజనం చేయండి. అంతా కలిసి ఆటలాడండి. ఇవన్నీ మీలో ఆందోళనల్ని దూరం చేస్తాయి. ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. □

# కేశ పాశాల రికార్డు !



'గిన్నీస్ బుక్'లో కెక్కడానికి ఏదీ అనర్హమైనది కాదు. ఏదైనా అదో అద్భుతంగానో, విభిన్నంగానో ఆకర్షణీయంగానో ఉంటే చాలు. అలాంటి ఓ ప్రత్యేకతతో 'గిన్నీస్'లో రికార్ట్స్ తానున్నానంటూ ఓ అమ్మడు పలకరిస్తోంటుంది. మగవలకు కేశాలంకరణ, కురుల సంరక్షణ గూర్చి చిట్కాలు అందించే ఓ యూట్యూబర్ రేణ'ధరియాల్ తానే పొడవాటి కేశాలను పెంచి రికార్డుల్లోకెక్కింది. భారతీయ సంస్కృతిలో కేశాలకు ఎంతో ప్రాధాన్యముంది. కేశ సంరక్షణ లేని ముఖఛాయకు పెద్ద విలువుంటుందని చెప్పడం కష్టం 'జుట్టు అందానికి ప్రతిరూపం' 2015 నుంచి ఒక్కసారి కూడా కత్తిరించకుండా జుట్టును పెంచుతూ, నిగనిగలాడే తైలసాధనాలతో సంరక్షించడంతో తాను 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు'లో పేరు సంపాదించానని ధరియాల్ చెబుతుంటారు. జుట్టును శుభ్రం చేయటంలోనూ చిక్కులు తీయడంతోనే తనకు రోజంతా సరిపోతుందని అయినా తాను అనుకుననది సాధించానని రేణు ఎగిరి గంతేస్తుంది. అలా ఏ కుర్చీ మీదనో, బల్లమీదనో నిలబడితే తప్ప ఆ కేశాల పొడుగు తెలియడం కష్టం. నేలపై పడకుండా కురులను జాగ్రత్తగా ఎత్తి పట్టుకుంటే తప్ప ఒకచోటి నుంచి మరో చోటుకి వెళ్లాడమూ కష్టమేనంటోంది. భారత్‌కు చెందిన రేణు ధరియాల్ ప్రపంచంలోనే అత్యంత పొడవైన జుట్టు కలిగిన మహిళగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఆమె జుట్టు పొడవును అధికారికంగా కొలవగా, అది 271.50 సెంటీమీటర్లు (8 అడుగుల 10 అంగుళాలు) ఉన్నట్టు నిర్ధారించారు. దీంతో ఆమె పేరు గిన్నిస్ బుక్‌లో నమోదైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈ రికార్డును అధికారులు ధ్రువీకరించారు. అంతకు ముందు, ఉక్రెయిన్‌కు చెందిన అలియా నసిరోవా (257.33 సెం.మీ.) పేరిట ఉన్న పాత రికార్డు బద్దలైంది. □

# ప్రీతికరమైన పుష్పాలు

పరమశివుడు భక్తులపట్ల చూపించే వాత్సల్యం అంతా ఇంతా కాదు. ప్రేమతో పూజిస్తే చాలు స్వామి పొంగిపోతాడు. అంకిత భావంతో అభిషేకిస్తే చాలు ఆనందంతో అనుగ్రహిస్తాడు. సదా శివుడికి కొన్ని రకాల పూవులంటే ప్రీతి ఎక్కువ. ఆ పూలతో పూజిస్తే ఆయన సంతోషంతో తన భక్తుల కోరికలను నెరవేరుస్తాడు. మల్లెలు .. విరజాజులు .. గులాబీలు . సంపెంగలు .. పున్నాగలు .. నాగకేసరాలు .. గరికపూలు మొదలైన పూవులతో అర్చిస్తే ఆయన ప్రీతి చెందుతాడు. ఎవరు తమ మనసులో ఏది కోరుకుని పూజించారో వెంటనే ఆ కోరిక నెరవేరేలా చూస్తాడు. అయితే అది ధర్మబద్ధమైన కోరిక అయ్యుండాలి. ఈ పూలతో స్వామిని పూజించడం వలన సమస్త పాపాలు దోషాలు తొలగి పోవడమే కాకుండా, తలపెట్టిన కార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తవు తాయి. ఆయు రారోగ్యాలతో కూడిన ఆనందకర మైన జీవితం లభిస్తుంది. అందువలన పరమ శివుడికి ఇష్టమైన పూలతోనే ఆయన్ని పూజించాలి .. అనునిత్యం ఆయనని సేవిస్తూనే తరించాలి. □



# మక్కల ఉప్మా



**చిటపట చినుకులు పడుతుంటే.. వేడి వేడిగా, కారం కారంగా ఏదైనా తినాలపిస్తుంది కదూ! మొక్కజొన్న కండెలు కాల్చుకుని, కాస్త ఉప్పు, నిమ్మరసం అద్ది తినాలనిపించ డం కూడా సహజమే! అనేక పోషకాలున్న మొక్కజొన్నను ఏదో రూపంలో తినమని నిపుణులు కూడా చెబుతున్నారు. కాబట్టి కొంచెం ఉప్మా చేసుకుందామా... వీటితో ఉప్మా ఏమిటని ఆశ్చర్యపోతు న్నారా? చాలా రుచిగా ఉంటుంది... ఎలా చేయాలో చూడండి.**

**కావలసినవి.** లేత మొక్కజొన్న కండెలు 4 ఉల్లిపాయ 1, పచ్చిమిరపకాయలు రెండు, నూనె 3 చెంచాలు, ఆవాలు, పచ్చి శనగపప్పు, మినప్పప్పు, జీలకర్ర అరచెంచా చొప్పున, ఎండుమిర్చి 1. కరివేపాకు రెండు రెబ్బలు, కొత్తిమీర గుప్పెడు, ఉప్పు రుచికి సరిపోతుంది

**తయారీ:** ఉల్లి, పచ్చిమిర్చిలను తరిగి ఉం చాలి. మొక్కజొన్న కండెలను కార్న్ కట్టర్తో లేదా చేత్తో గింజలు ఒలుచుకోండి. అవి సుమారుగా రెండు కప్పులు అవుతాయి వాటిని మిక్సీజార్లో వేసి నీళ్ల పోయకుండా పల్స్ బటన్ ప్రెస్ చేసి రెండుసార్లు తిప్పుకోవాలి. ఎక్కువగా తిప్పితే పిండిలా అయిపోతుంది. కొంచెం గింజలు నలిగితే చాలు అప్పుడు రవ్వలా ఉంటుంది. గింజలు మరీ లేతగా ఉంటే కొంచెం ముద్దగా అవుతుంది. మరేమీ పర్వాలేదు కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, పచ్చి శనగపప్పు, మినప్పప్పు, జీలకర్ర, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. నిలువుగా కోసిన ఉల్లిపాయ ముక్కలు, పచ్చి మిరపకాయ ముక్కలు వేయాలి. అవి కాస్త రంగు మారాక మొక్కజొన్న రవ్వ, ఉప్పు వేసి కలిపి, మూత పెట్టేసి సన్నని సెగ మీద కాసేపు మగ్గనివ్వాలి. ఐదు నిమిషాల తర్వాత ఒకసారి మొత్తం కలిపి కొత్తిమీర వేసి మళ్ళీ మూత పెట్టాలి. మెత్తగా ఉడిందను కున్నాక దంచితే.. పోషకాల మొక్క జొన్న ఉప్మా రెడీ! ఇదెంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఒకసారి చేసి చూడండి. □

# హాయిగా నవ్వేద్దాం !



నవ్వు నాలుగు విధాల చేటు అంటూ ఆడపిల్లల నవ్వులపైనా ఆంక్షలు విధించే **ఆనాటి రోజులు కావివి. నవ్వడమే యోగం, భోగం అంటూ వైద్యులు సూచిస్తోన్న సందర్భాలే ఇప్పుడన్నీ.** ఇదే విషయాన్ని జర్నల్ ఆఫ్ క్లినికల్ సైకాలజీలో ప్రచురితమైన అధ్యయనంతో పాటు మేరీ ల్యాండ్, ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయాలు చేసిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వివరాల ప్రకారం నవ్వు మవ్వు మహిళల్లో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్), ఎపినెఫ్రైన్ (ఆందోళన హార్మోన్) స్థాయిలను తగ్గిస్తుంది. హృదయ నాళాల పనితీరునీ మెరుగుపరుస్తుంది. ఒంట్లో ఇమ్యునోగ్లోబులిన్ ఎ(ఐజిఎ) స్థాయిలను పెంచి అంటువ్యాధులతో పోరాడే శక్తినిస్తుంది. డిప్రెషన్‌తో బాధపడుతున్న మహిళల్లో ఆ లక్షణాలనూ తగ్గించ గలదట. నిద్రలేమితో బాధపడుతున్న స్త్రీలతో గాఢనిద్రకు సాయపడుతుందట. అంతేకాదు, నవ్వు థెరపీలా పనిచేసిమెనోపాజ్ లక్షణాలనూ తగ్గిస్తుందట. మరి ఇన్ని ప్రయోజనాలున్నాయని తెలిశాక నవ్వకపోతే ఎలా? □



# 'కపాలి' నుంచి హన్సిక ఫస్ట్ లుక్ రిలీజ్

హీరో రోహిత్ నారా ప్రస్తుతం పోలీస్ నేపథ్యంలో సాగే సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ 'కపాలి'లో నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు రామ్ గన్ని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సప్త అశ్వ మీడియా వర్క్స్ బ్యానర్‌పై కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మించగా, విజయ్ కృష్ణ లింగమనేని సమర్పిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా హన్సిక మోత్వానీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఈ లుక్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇంటెన్స్ లుక్‌లో హన్సిక కనిపిస్తున్న ఈ పోస్టర్.. 'కపాలి' కథలో ఆమె పాత్రకు ఉన్న ప్రాధాన్యతను సూచిస్తోంది. ఆమె చుట్టూ ఉన్న మిస్టీరియస్ ఎలిమెంట్స్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి.

# 12న 'ఇరుముడి' ట్రైలర్



మాస్ మహారాజా రవితేజ మచ్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 21న భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌తోనూ ప్రేక్షకుల్లో ఉత్సాహం పెరుగుతోంది. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్', పాటలతో ఆసక్తిని రేకెత్తించిన చిత్ర బృందం, ఇప్పుడు థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. ఆగస్టు 12న భీమవరంలో జరిగే భారీ కార్యక్రమంలో 'ఇరుముడి' ట్రైలర్ విడుదల కానుంది. ఈ కార్యక్రమానికి రవితేజ స్వయంగా హాజరుకానుం డటంతో, ఇది సినిమా ప్రచారంలో ఒక కీలక ఘట్టం కానుంది. ట్రైలర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ రెండు విభిన్న అవతారాల్లో కనిపిస్తున్నారు. ఒకవైపు నోటిలో గొడ్డలితో మాస్ లుక్‌లో కనిపిస్తుండగా, మరోవైపు అయ్యప్ప మాల ధరించిన ఆధ్యాత్మిక అవతార్‌లో కనిపిస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌లో సినిమా కథలోని భావోద్వేగ, ఆధ్యాత్మిక అంశాలనే ఎక్కువగా ప్రజెంట్ చేశారు. ఇప్పుడు ట్రైలర్ ద్వారా రవితేజ పాత్ర ఏమిటి? ఇతర కీలక పాత్రలతో ఆయన సంబంధం ఎలా ఉంటుంది? అసలు కథను నడిపించే పరిస్థితులు ఏమిటి? అనే విషయాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# 'టాక్సిక్' ట్రైలర్ లాంచ్



ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్' ట్రైలర్ విడుదలైంది. రాకింగ్ స్టార్ యశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ ట్రైలర్.. అధికారం, ప్రేమ, ద్రోహం, ప్రతీకారం చుట్టూ తిరిగే ఓ భారీ గ్యాంగ్‌స్టర్ ప్రపంచాన్ని పరిచయం చేసింది. ఈ కథలో రాయా, అతని కుమారుడు మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధం ప్రధాన భావోద్వేగంగా కనిపిస్తోంది. తండ్రి, కొడుకుల మధ్యే సంఘర్షణకు దారితీసే పరిస్థితులు ఆసక్తిని పెంచుతున్నాయి. మరోవైపు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి పాత్రలు కూడా కథలో కీలకంగా కనిపిస్తున్నాయి.

అవార్డు విన్నింగ్ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ తనదైన టేకింగ్, విజువల్ స్టైల్‌తో 'టాక్సిక్' ప్రపంచాన్ని పూర్తిగా డిఫరెంట్‌గా రూపొందించినట్లు ట్రైలర్ చెబుతోంది. భారీ యాక్షన్ సీక్వెన్సులు, థ్రిల్లింగ్ మూమెంట్స్, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, డార్క్ అండ్ టెక్చర్డ్ విజువల్స్‌తో 'టాక్సిక్' ప్రపంచాన్ని ట్రైలర్ చాలా గ్రాండ్‌గా చూపించింది.

ఇంగ్లీష్, కన్నడ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ వెర్షన్స్‌లో విడుదల కానుంది. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించిన 'టాక్సిక్' ఆగస్టు 26, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. బెంగళూరులో గ్రాండ్‌గా జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ..'ట్రైలర్ అద్భుతంగా ఉంది. యశ్ ప్రతి సినిమాతో ఎదుగుతుండటం నాకు చాలా ఆనందంగా ఉంది. తను అద్భుతంగా ముందుకు వెళ్తున్నాడు. తనకు మరెన్నో విజయాలు రావాలని కోరుకుంటున్నాను' అన్నారు. రాకింగ్ స్టార్ యశ్ మాట్లాడుతూ.. ' ఇది నా సినిమా కాదు.. ఇది ఇండియన్ సినిమా. ఎంతోమంది ప్రతిభావంతులు కలిసి ఈ సినిమాను రూపొందించారు. ఇండియన్ సినిమాను గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై నిలబెట్టాలనే సంకల్పంతో ఈ సినిమా చేశాం. ఇది చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ సినిమా కోసం ఎంతోమంది హార్డ్ వర్క్ చేశారు' అన్నారు. నిర్మాత కెవిఎన్ మాట్లాడుతూ..'కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ఈ వేడుకకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. చాలా ప్రతిష్టాత్మకమైన సినిమా ఇది. చాలా బోల్డ్ విజన్‌తో తెరకెక్కించిన ఈ సినిమాను దర్శకురాలు గీతు మోహన్‌దాస్ విజన్‌తోనే ఇంత అద్భుతంగా రూపొందించగలిగాం. నయనతార, రుక్మిణి వసంత్, తారా సుతారియా అద్భుతంగా నటించారు. రాకింగ్ స్టార్ యశ్ లేకపోతే ఈ సినిమా సాధ్యపడేది కాదు. ఆయన చాలా ప్యాషన్‌తో, హార్డ్ వర్క్‌తో పనిచేశారు' అన్నారు. హుమా ఖురేషి మాట్లాడుతూ 'నేను ఎక్కడికి వెళ్ళినా ఈ సినిమా గురించే అడుగుతున్నారు. ఈ సినిమాలో భాగం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది' అన్నారు. కియారా అద్వానీ మాట్లాడుతూ.. 'ట్రైలర్ చూసిన తర్వాత అద్భుతంగా అనిపించింది. ఈ సినిమాలో నన్ను భాగం చేసిన గీతుకి, యశ్‌కి థాంక్యూ' అన్నారు. రుక్మిణి వసంత్ మాట్లాడుతూ..'చాలా అద్భుతమైన నటీనటులతో కలిసి ఈ సినిమాలో పనిచేసే అవకాశం దొరకడం చాలా ఆనందంగా ఉంది' అన్నారు. నయనతార మాట్లాడుతూ..'టాక్సిక్' నాకు చాలా స్పెషల్ ఫిలిం. నన్ను ఈ సినిమాలో భాగం చేసిన నిర్మాత కేవీఎన్‌కి థాంక్యూ. ఆయనతో కలిసి మరెన్నో సినిమాలు చేయాలని ఉంది. రుక్మిణి, తారా, హుమా, కియారా అందరికీ థాంక్యూ. వారితో కలిసి నటించడం చాలా ఆనందంగా అనిపించింది' అన్నారు. దర్శకురాలు గీతు మోహన్‌దాస్ మాట్లాడుతూ 'కేవీఎన్‌కి థాంక్యూ. ఆయన వల్లే ఈ సినిమా సాధ్యమైంది. మా కోసం ఎక్కడా రాజీ పడకుండా అన్ని సమకూర్చారు. మాపై పెట్టుకున్న నమ్మకానికి ధన్యవాదాలు. మా ప్రొడక్షన్ టీమ్‌కి, డైరెక్షన్ టీమ్‌కి, నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు' అన్నారు.

# 'వారణాసి' నుంచి రెండు స్పెషల్ స్టిల్స్



సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'వారణాసి' చిత్రం నుండి రెండు ప్రత్యేక స్టిల్స్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ స్టిల్స్‌తో రుద్ర తన నేచురల్ లుక్‌లో ప్రపంచానికి తొలిసారిగా కనిపించాడు. మొదటి స్టిల్‌లో దట్టమైన అడవి మధ్యలో ఒక వెదురు తెప్పపై విశ్రాంతి తీసుకుంటున్నట్టుగా రుద్ర కనిపిస్తున్నాడు. ఇక ఆ స్టిల్‌ను చూస్తే పాల సంద్రంలో ఆదిశేషుపై సేదతీరే శ్రీ మహా విష్ణువులా కనిపిస్తున్నారు. ఇంకోస్టిల్‌లో కెన్యాలోని మసాయి మారా విశాలమైన మైదానాలకు చెందింది. అక్కడ రుద్ర జిరాఫీలు, వైల్డ్‌బీస్ట్‌ల మధ్య నిలబడి, వెనక్కి తిరిగి చూస్తున్నాడు. ఈ రెండు స్టిల్స్‌ను గమనిస్తే 'వారణాసి' సినిమాలోని సోల్, రుద్ర పాత్ర తీరు గురించి అందరికీ అర్థమయ్యేలా ఉంది. శతాబ్దాలను దాటి ప్రపంచాన్ని చుట్టివచ్చే ఓ వ్యక్తి ప్రయాణంగా సాగే ఇతిహాసం ఇది. ఇందులో ఒక వ్యక్తి అసాధారణ ప్రయాణం అతడిని భారతదేశంలోని పవిత్ర జలాల నుండి భూమి మారుమూల ప్రాంతాలకు తీసుకువెళుతుంది. దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ మేరకు పోస్ట్ వేస్తూ.. 'రుద్ర తనకంటే ఎంతో గొప్పదైన, పెద్దదైన ఒక ఉద్దేశాన్ని నెరవేర్చడానికి జన్మించాడు. అతను కోరుకోని విధిని మోస్తున్నాడు. అతను చమత్కారి, సున్నితమైనవాడు, ఉగ్రరూపం దాల్చగలడు. మహేష్ అతనికి తీసుకువచ్చింది అదే. ఉగ్రంగా కనిపించే పాత్రను ఎవరైనా పోషించగలరు. కానీ ఒకేసారి ఉగ్రంగా, సున్నితంగా నటించగలవారు చాలా తక్కువ మంది ఉంటారు. ఈ ఫ్రేమ్‌లు మా ఆఫ్రికా షెడ్యూల్ నుండి తీసుకోబడ్డాయి. ఏ సెట్ ఇవ్వలేని అనుభూతిని ఆ నేల మాకు ఇచ్చింది. కిలిమంజారో చుట్టూ మసాయి మారాలో షూటింగ్ చేస్తున్నప్పుడు నేను నివ్వెరపోయాను. కొన్ని ఉదయాన్నే, మా కళ్ల ముందు ఉన్నదాన్ని 1.43:1 ఐమాక్స్ ఫ్రేమ్ కూడా ఇమడ్చలేదని నాకు అనిపించింది' అని అన్నారు.



# ఘనంగా 'శివ గాడి జిందగీ' మూవీ టైటిల్, సాంగ్

ఐశ్వర్య సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై సింధుసూర్య నిర్మిస్తున్న నూతన చిత్రం 'శివ గాడి జిందగీ'. సచిన్ రామ్ ప్రతాప్, హాసిని దేవరకొండ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి వినయ్ రెడ్డి చందుపట్ల దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌ను నిర్మాత సురేష్‌బాబు లాంచ్ చేశారు. సాంగ్‌ను అతిథులుగా పాల్గొన్న రీల్‌ఆన్ సీఈఓ దాశరథం బిట్ల, రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్ ప్రిన్సిపల్ పూల సందీప్ కుమార్ నాయుడు, ప్రముఖ జర్నలిస్టు శివ మల్లాల విడుదల చేశారు. చిత్ర యూనిట్‌కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

కామెడీ, ఎమోషన్, డ్రామా, ఫ్రెండ్‌షిప్, లవ్ వంటి అన్ని రకాల వినోద అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఒక సామాన్య మనిషి తన జీవితంలో ఎదుర్కొన్న రకరకాల పరిస్థితులు, సంఘటనలు, భావోద్వేగాల సమాహారంగా ఈ చిత్రం సాగనుంది. ప్రతీ సన్నివేశానికి ఒక బలమైన కారణం, ప్రతీ పాత్రకు ఒక ప్రాధాన్యత, ప్రతీ ఎమోషన్‌కు ఒక అనుబంధం ఉండేలా దర్శకుడు ఈ కథను మలచడం విశేషం.

లాంచ్ కార్యక్రమంలో దర్శకుడు వినయ్ రెడ్డి చందుపట్ల మాట్లాడుతూ "శివ గాడి జిందగీ' అనేది కేవలం ఒక వ్యక్తి కథ మాత్రమే కాదు... ఇది మన సమాజంలోని ప్రతి సగటు మనిషి జీవితానికి ఒక చక్కటి ప్రతిరూపం. జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలు, స్నేహం, ప్రేమ, భావోద్వేగాలను చాలా సహజంగా చూపే ప్రయత్నం చేశాం. ప్రతి ఒక్కరినీ ఈ కథ ఆకట్టుకుంటుంది. అలాగే నేను రాసిన పాటను భావయుక్తంగా పాడిన పావని వాసకి, అద్భుతమైన సంగీతాన్ని అందించిన సాయికి నా ప్రత్యేక ధన్యవాదాలు. మా సినిమా టైటిల్, సాంగ్ లాంచ్ కార్యక్రమానికి విచ్చేసి మమ్మల్ని ఆశీర్వదించిన ముఖ్య అతిథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అన్నారు.



నిర్మాత సింధు సూర్య మాట్లాడుతూ "ఐశ్వర్య సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమా చాలా ప్రత్యేకమైనది. దర్శకుడు వినయ్ రెడ్డి గారు అనుకున్న కథను చాలా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. హీరో సచిన్ రామ్ ప్రతాప్, హీరోయిన్ హాసిని దేవరకొండలతో పాటు ప్రతీ నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారు. జేపీ రెడ్డి గారి ఛాయాగ్రహణం, సాయి గారి సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ప్రేక్షకులందరికీ నచ్చేలా రూపొందుతున్న ఈ చిత్రాన్ని త్వరలోనే మీ ముందుకు తీసుకువస్తాం" అని అన్నారు.

# ధర్మరాజస్వామి ఆలయంలో ఆడి పొంగళ్ళు

## సదుపాయాల్లేక తిప్పలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ధర్మరాజుల స్వామి అలయంలో ఆడినెల మూడో వారం నిర్వహించే పొంగళ్ళకు సంబంధించి పాలకులు,అధికారులు పట్టించుకోలేదు. ఆదివారం చుట్టుపక్కల గ్రామాల నుంచి పొంగళ్లు పెట్టుకోవటానికి వచ్చిన మహిళలు నిలువ నీడ లేక తల్లడిల్లారు.అధికారులకు తెలియదో లేక నిర్లక్ష్యమో కానీ ఇక్కడ ఆదివారం మహిళల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది.ఈ అంశానికి సంబంధించి బిజెపి నాయకుడు గరికపాటి రమేష్‌మాట్లాడుతూ ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు, అర్చనలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అగ్నిగుండం ఉత్సవం రోజున పొంగళ్లు పెట్టుకోలేని భక్తుల కోసం ఆడి మాసంలో ప్రతి ఆదివారం పొంగళ్లు పెట్టుకునే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా మూడవ ఆదివారం సందర్భంగా ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు ఆలయ ప్రాంగణంలోనే పొంగళ్లు వండుకొని స్వామివారికి నివేదన చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భజనలు, నామస్మరణతో ఆలయం భక్తి పరిమళాలతో నిండిపోయింది. సదుపాయాల కొరతతో ఇబ్బందులు అయితే విపరీతంగా ఎండలు కాయడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్సవ సమయంలో మాత్రమే ఏర్పాట్లు చేసి, మిగతా రోజుల్లో భక్తులకు కనీస సదుపాయాలు కల్పించడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. "ఎండకు నీడ కోసం కనీసం పందిళ్లు వేసి ఉంటే బాగుండేది. చిన్నపిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడ్డారు" అని భక్తులు తెలిపారు. ఆలయ అధికారులు భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించి, ఆడి మాసం అంతా నీడ, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని బిజెపి సీనియర్ నాయకులు గరికపాటి రమేష్ బాబు కోరారు.

# తిరుపతి డివిజన్

## అమరావతి ఛాంపియన్‌షిప్ జిల్లా స్థాయి పోటీల

ప్రారంభోత్సవంలో శాప్ చైర్మన్ రవి నాయుడు



తిరుపతి క్రీడ, ఆగస్టు 9 ప్రభాతవార్త

తిరుపతి పట్టణంలోని తారకరామ స్టేడియంలో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్-2026 తిరుపతి జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాస్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడమే అమరావతి ఛాంపియన్‌షిప్-2026 పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోటీలను అండర్-17, అండర్-23 రెండు వయస్సు విభాగాల్లో, మొత్తం 12 క్రీడాంశాల్లో నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ పోటీలు చక్కటి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం, వాలీబాల్ పోటీలను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక శాసన సభ్యులు ఆరణి శ్రీనివాస్‌తో కలిసి శాప్ చైర్మన్ రవి నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోటా వాసు, శాప్ బోర్డ్ డైరెక్టర్ రజనీ తదితరులు పాల్గొన్నారు.

## 12 రోజులు గుడిమల్లంలో వేదపారాయణం

ఏర్పేడు,ఆగస్టు 9 ప్రభాతవార్త



గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత వరశురావేశ్వరాలయంలో ఆదివారం వేద పా రాయణం శ్రీకారం చుట్టారు.ఈ ఏడాది సాధారణం కన్నా వర్షాలు తక్కువ ఉండటం వేసవిని మించిన ఎండలతో దడ పుట్టిస్తుండటంతో స్థానిక శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ చైర్మెన్ బత్తలగిరి నాయుడు, ఇఓ మునిశేఖర్‌లు కలసి కంచికామకోటటి పీఠాధిపతిని కలసి ఆలయ ఆవరణలో వేదపారాయణకు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆరుగురు వేదపండితులను నియమించారు.ఆరుగురిని సంకల్పంచాదస్వామిని నియమించారు. ఆయన సారథ్యంలో ఆదివారం వేదపారాయణం ప్రారంభం మైంది. 12రోజుల పాటు నిర్వహించే వేదపారాయణంతో లోక క్షేమం, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతులతో ఆకాంక్షిస్తూ చేపట్టిన కార్యాక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని చైర్మెన్ గిరినాయుడు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాలకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసారు. హోమగుండాలుఏర్పాటుచేసారు. వేదపండితులు వేద మంత్రాలను ఘోషిస్తుండగా ప్రకృతి పరవశించింది

## సర్ అన్ మ్యాపింగ్ నోటీసులు జారీ

వ్యక్తిగతంగా పరిశీలిస్తున్న కమిషనర్



శ్రీకాళహస్తి,. ఆగస్టు 9 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో అన్ మ్యాపింగ్,అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారి ప్రక్రియ వేగంగా జరుగుతుంది.ఈ నేపథ్యంలో మున్సిపల్ పరిధిలో బిఎల్‌ఓల పని తీరును ఆదివారం కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డి వ్యక్తిగతంగా పరిశీలించారు.పోలింగ్ స్టేషన్46 నుంచి 50, 52,53ల పరిధిలో జరుగుతున్న పని తీరును ఆయన పరిశీలించారు. ప్రతిఒక్కరికి నోటీసులు సక్రమంగా జారి చేయాలని సూచించారు.అంతేకాక వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు.ముసాయిదాలో ఎందుకు పేరు లేదో వివరించాలన్నారు.అవసరమైన తదుపరి చర్యలను వివరించి అర్హత ఉంటే అవకాశం కల్గించాలని సూచించారు.అర్హత ఉన్న ఓటర్ల వివరాలుసక్రమంగా నమోదు అయ్యేలా ఎలాంటి పొరబాట్లకు అవకాశం లేకుండా నిర్వహించాలన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణి నిర్ణీత సమయం లోపల పూర్తి చేయాలన్నారు.

## కళాకారుల ధర్నా జయప్రదం చేయండి

ప్రజానాట్యమండలి పిలుపు



శ్రీకాళహస్తి ఆగస్టు 9 ప్రభాతవార్త

గ్రామీణ జానపద, పౌరాణిక వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25న తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు ఆదివారం తెలిపారు. శ్రీకాళహస్తి సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కళాకారులకు గుర్తింపు కార్డులు, ప్రత్యేక కాలనీలు, జీవనోపాధి కోసం పాడి ఆవులు, ప్రయాణ రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతారని, జిల్లాలోని కళాకారులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు కె చారులత ప్రజా చైతన్య గ్రామీణ జానపద ఆధ్యాత్మిక కళాకారుల సంఘం గురువులైన పి సుబ్రహ్మణ్యం దాసు సీతారామయ్యదాసు చిన్నయ్య దాసు మునిరాజా దాసు గురవాచారిదాసు బాలయ్య దాసు తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నారాయణవనం మండలం వైసీపీకి బిగ్ షాక్...!

తిరువట్యంలో 70 కుటుంబాలు టిడిపిలోకి..



నారాయణవనం, ఆగస్టు 9 ప్రభాతవార్త :

నారాయణవనం మండలం తిరువట్యంలో సుమారు 70 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి పార్టీలోకి మారారు. వైసీపీకి కంచుకోటగా వున్న తిరువట్యంలో తెలుగుదేశం పార్టీలోకి వెళ్లడంతో ఆ పార్టీ నేతలకు బిగ్ షాక్ తగిలింది. తిరువట్యం మాజీ ఉప సర్పంచ్ కంబుకుట్టి రజిని అతని అనుచరులు సుమారు 70 కుటుంబాలు సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బిఎల్‌ఎ ఇంచార్జ్, నారాయణవనం జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్ సమక్షంలో ఆదివారం ఉదయం టిడిపి కండువాను వేసుకున్నారు. ఏళ్ల తరబడి వైసీపీ పార్టీలో వున్నప్పటికి ఎలాంటి అభివృద్ధి తమకు అందలేదని, కావున తమకు టిడిపిలోనే గుర్తింపు, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతుందున్న నమ్మకంతో సుమన్‌కుమార్ సమక్షంలో చేరామన్నారు. ఇకపై ఇతర పార్టీల పక్క చూపులు వుండదని, మంచైనా?చెడుయైనా? సుమన్‌కుమార్‌తోనే వుంటామని ప్రతిజ్ఞ చేశారు. సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో తిరువట్యం పంచాయతీలో టిడిపి మరింత బలపడడానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. అలాగే నారాయణవనం మేజర్ పంచాయతీ నుంచి ఎంహెచ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 10 వైసీపీ మద్దతు కుటుంబాలు టిడిపిలో సుమన్ సమక్షంలో చేరారు. అలాగే కశింమిట్ట పంచాయతీకి చెందిన టి యువరాజు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరందరికి టిడిపి కండువాలను వేసి కోనేటి సుమన్‌కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అమరావతికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

కేవీబీపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త:

రాజధాని అమరావతికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కేవీబీ పురం మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నుంచి రాష్ట్ర రాజధాని, హైదరాబాద్‌కు రెండు మార్గాలల్లో ఉనిందని పేర్కొన్నారు. కడప, కర్నూలు మీదుగా రాజధాని, హైదరాబాద్‌కి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు మీదుగా రాజధాని, హైదరాబాద్‌కు శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నుంచి నడిచేవని, కేవీబీ పురం మండలం చిత్తూరు జిల్లా రాజధానికి శ్రీకాళహస్తి డిపో నుంచి కేవీబీ పురం మీదుగా పిచ్చాటూరు మీదుగా చిత్తూరు, పలమనేరు చేరుకునేవని తెలిపారు. ఈ విధంగా నాడు బస్సులు నడిచేవని మండలం జిల్లా నియోజకవర్గ జిల్లా కేంద్రానికిబస్సులు ఉండేవని ఆ నాడు ఆర్టీసీ తిరుపతిఆర్‌ఎం అధికారులు చెంగల్‌రెడ్డి బస్సులు రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ విధంగాజిల్లా కేంద్రానికి రాష్ట్ర రాజధానికి డిపో నుంచి బస్సులు నడిపేవారని, నేడు విభజన చేసి రాజధాని అమరావతికి మారిస్తే అమరావతికి బస్సు నడపడం లేదని, ఇప్పటికైనా ఆర్టీసీ ఆర్‌ఎం అధికారులు స్పందించి శ్రీకాళహస్తి డిపో నుంచి గతంలో ఉన్నట్లుగా అమరావతి, రాజధానికి నెల్లూరు మీదుగా బస్సు నడపాలని ప్రస్తుతం శ్రీకాళహస్తి డిపో నుంచి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కి బస్సు కడప మీదుగా శ్రీకాళహస్తి డిపో బస్సు ఉందని, మన రాష్ట్ర రాజధాని అమరావతికి బస్సు నడపాలని మండల ప్రజలు వరదయ్యపాళెం, బుచ్చినాయుడు కండ్రిగ, పిచ్చాటూరు, నాగలాపురం, టీవీ పురం తదితర నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## రెండేళ్ళ అభివృద్ధి, సంక్షేమంపై ఇంటింటికి తెలుగుదేశం

విజయపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వం రెండేళ్ళ నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను ఆదివారం మండలంలోని కోసలనగరం, మిట్టూరు గ్రామాల్లో టీడీపీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీచేశారు. ఈసందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని అక్కడి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, స్థానిక నాయకులు ఓబుల్‌రాజు, చిన్నబ్బరాజు, వెంకటరమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైదాన ప్రాంత గిరిజన గ్రామాలు షెడ్యూల్ ఏరియాగా ప్రకటించాలి..!

యానాదుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పరమాల గోపి



చంద్రగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

మైదాన ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాగా ప్రకటించాలని యానాదుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పరమాల గోపి డిమాండ్ చేశారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద ఆదివారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు, ఇళ్ళ స్థలాలకు పట్టాలు, చంద్రగిరిలో గిరిజన సమావేశ మందిరం, శ్మశాన వాటిక, మైదాన ప్రాంత గిరిజనులకు సబ్ ప్లాన్ అమలు, విద్యార్థులకు చదువు, ఉద్యోగల కోసం ప్రత్యేక కోటా అమలు చేయాలని కోరారు. గిరిజనులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు.

## భజన గుడి వద్ద బిల్లుల వసూళ్ళు సౌకర్యవంతం



చంద్రగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

ప్రతి నెలా భజనగుడి వద్ద విద్యుత్ బిల్లులు చెల్లించడం తమకు అత్యంత సౌకర్యవంతంగా వున్నట్లు గ్రామీణ ప్రజలు వాపోతున్నారు. కరెంట్ బిల్లుల చెల్లింపుకు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానం ఆన్‌లైన్ చెల్లింపులపై ఆదివారం విద్యుత్‌శాఖ అధికారులు శానంబట్లలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నిరక్ష్యరాసులు ఆన్‌లైన్‌లో పేమెంట్ చేయడం నష్టపూరితమని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యావంతులే తరచూ ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్న నేపథ్యంలో తాము చెల్లించిన మొత్తం ఏదేని కారణాలతో విఫలమైతే తమకు ఆ మొత్తాన్ని తిరిగి ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. కాలం ఎంత మారినప్పటికీ అందుకు తగినట్లు కష్టాలు సైతం మారుతున్నందున విద్యుత్‌శాఖ అధికారులు ఎప్పటివలే భజనగుడి వద్ద బిల్లులు స్వీకరించే దిశగా ప్రభుత్వానికి నివేధించాలని వినతి చేశారు. దీంతో అధికారులు బిల్లుల వసూళ్ళపై పునరాలోచనలో పడ్డారు.

## ఘనంగా ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవం



నారాయణవనం, ఆగస్టు 9 ప్రభాతవార్త :

ఆడి(ఆషాడ)నెలలో జరిగే ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవాలు ఆదివారం ఐదవ రోజు కూడా ఘనంగా జరిగింది. నారాయణవనం మేజర్ పంచాయతీలో వెలసిన టిటిడి ఆలయం పద్మావతీదే సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో ఆదివారం సాయంత్రం అమ్మవారిని తిరుచ్చివాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. భక్తులకు ప్రసాదాలను అందించారు.

# మార్పు కోసం సిపిఐ పాదయాత్ర : మురళి



తొట్టంబేడు ఆగస్టు 9 ప్రభాతవార్త

తొట్టంబేడు గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి రుద్రపాకు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్రను చేపట్టారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పి మురళి పాల్గొని మాట్లాడుతూ జాతీయ కమిటీ పిలుపుమేరకు పాదయాత్ర చేపట్టడం జరిగిందనీ కేంద్రంలో బిజెపి రాష్ట్రములో ప్రభుత్వములు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలో ఉన్న ఈ దశాబ్దం క్రమంగా ఆందోళన నిరాశ పెరుగుతున్న కష్టాలకు దారితీసింది అని ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి ఉపాధి సంక్షేమం సుపరిపాలన మరియు మెరుగైన భవిష్యత్తు అందిస్తామని వాగ్దానం చేసిందని నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ధరల పెరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీన పడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుచించుకుపోతున్న ప్రజాస్వామ్యం పెరుగుతున్న సామాజిక ఉద్రికతలను ఎదుర్కొంటుందని అయినప్పటికీ మోడీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపుకు మళ్ళిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య మార్పు సందేశాన్ని చేర వేస్తూ ఈ నెల 15 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచారం పాదయాత్రలకు పిలుపునిచ్చిందన్నారు సెప్టెంబరు 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలియజేశారు. సాగు భూములు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అందాలంటే మార్పు కావాలి అంటే లక్షలాదిమంది చల్లో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జె.తులసి రాజన్ మించల శివ కుమార్,కత్తి రవి, నరసింహారావు, శాఖ సభ్యులు వెంకట కృష్ణయ్య వెంకటస్వామి ధనమ్మ కృష్ణమ్మ సుబ్రమణ్యం రవి తదితరులు పాల్గొన్నారు

## ఎరికంబట్టులో సప్రవాహనంపై ఊరేగిన ధర్మరాజులస్వామి

నారాయణవనం, ఆగస్టు 9 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని నారాయణవనంలో ప్రసిద్ధి చెందిన ద్రౌపతిదేవి సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం సాయంత్రం సప్రవాహనంపై వెంటకృష్ణ పాలెం, ఎరికంబట్టు గ్రామాల్లో ఘనంగా ఊరేగారు. అంతకు ముందు ఆలయాన్ని విద్యుత్ దీపాలు, తోరణాలు, పచ్చనిమామిడి ఆకులతో అలంకరిం చారు. మేళాతాళాలు, మంగళవా యిద్యాలు, భాణ సంచా వేడుకల నడుమ ఘనంగా ఊరేగారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని హారతులు పట్టారు. అనంతరం స్వామి, అమ్మవారిని దర్శించుకొని టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించు కున్నారు. మధ్యాహ్నం తిరుపతికి చెందిన హరికథ గాణ ప్రవీణ భాగవతారిణి యం.పూర్ణ ఆద్వర్యంలో మహాబారతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దేశప్పరెడ్డి, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ ని కలిసిన బ్రాహ్మణ సంఘం నాయకులు



వెంకటగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త: బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణువులను వెంకటగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు కలిశారు. పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. బ్రాహ్మణులందరూ రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి తెలిపారు. రాజకీయాల్లో బ్రాహ్మణుల శాతం చాలా తక్కువ ఉందని చెప్పారు. బ్రాహ్మణులందరూ సమస్యల సాధనకు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండగా బ్రాహ్మణులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కూడా అధికంగా నిధులు ఇచ్చి సంక్షేమానికి ఖర్చు పెట్టారని తెలిపారు. బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీలో సభ్యులు విరివిగా చేరాలని తెలిపారు. బ్రాహ్మణులందరూ ఐక్యతను చాటాలని తెలిపారు. లక్ష మంది బ్రాహ్మణులతో భారీ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విజయవాడలో మల్లాది విష్ణు దీక్షలో ఎమ్మెల్యే బోండా ఉమా అనుచరులు దాడి చేయడం దారులుమన్నారు. ఈ దాడి బ్రాహ్మణులు, వైశ్యాసుల మీద జరిగినట్టేనని తెలిపారు. ఎమ్మెల్యే బోండా ఉమా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్లాది విష్ణు పై జరిగిన దాడిని బ్రాహ్మణ సంఘాలు ఖండించాయి. బ్రాహ్మణ సంఘం నాయకులు సిపిఎల్ నరసింహారావు, సురేష్, కాకర్ల రవి, గిరిధర్, శర్మ తదితరులు మల్లాది విష్ణు, కోన రఘుపతిలను కలిశారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ దృష్టి



తడ, ఆగస్టు 9 ప్రభాతవార్త: తడ మండలం, అనప గుంట గ్రామంలోని ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ దెయ్యాల కిరణ్ అనప గుంట గ్రామంలోపర్యటించి అక్కడ ప్రజలతో కలిసి గ్రామంలోని ప్రధాన సమస్యలు అయినటువంటి త్రాగునీరు, పారిశుద్ధం, మౌలిక వసతులు, పెండింగ్ లోఉన్న ఇంటి నిర్మాణాలు గురించి ప్రజలతో కలిసి చర్చించి వారి యొక్క సమస్యలు గురించి అభిప్రాయాలు తెలుసుకున్నారు, తర్వాత దెయ్యాల కిరణ్ మాట్లాడుతూ ఈ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యల్ని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అలాగే అనపగుంట గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తడ మండల ఉపాధ్యక్షుడు చంద్రారెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆవల రమణ, కిషన్ మోర్చా అధ్యక్షులు జోగి వినోద్, మహిళ అధ్యక్షురాలు శ్వేత, తిరుపతి జిల్లా అడ్వకేట్ విభాగం నాయకులు మధుకర్ బాబు, తడమండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పూజారి లోకేష్ కాంగ్రెస్ పార్టీ తడ మండల నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

తడ, ఆగస్టు 9 ప్రభాతవార్త: రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని



గ్రామస్థాయి నుండి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తడ మండల బిజెపి అధ్యక్షులు చిల్లకూరు తేజ రెడ్డి మండల నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఆదివారం తడ మండలం బిజెపి కార్యాలయంలో తడ మండల బిజెపి నాయకులు సమావేశమయ్యారు రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పాత్ర పోషించడం తో పాటు బిజెపి పార్టీ బలోపేతాని కృషి చేయాలని ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని చర్చించుకున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సారధ్యంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఇంటి పైన జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని తేజ రెడ్డి సూచించారు. బిజెపి నాయకులు చెంగారెడ్డి, చక్రపాణిరెడ్డి, రమేష్, శంకర్, రామ్కి, మునస్వామి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు సద్వినియోగం చేసుకుని...గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి: కలెక్టర్



చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త: గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని గిరిజనులు ఆర్థికంగా ముందడుగు వేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఏ సమావేశ హాలులో ఆదివారం జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు-2026 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ గిరిజనులు చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. అలాగే గిరిజనులు తమ పిల్లలను తప్పనిసరిగా చదివించు కోవాలన్నారు. ఆదివాసి యువత తమ సంప్రదాయ, సాంస్కృతిక మూలాలకు క్రమంగా దూరమవుతు న్నారన్నారు. జిల్లాలో 60 వేల గిరిజన జనాభా వున్నారని, దాదాపు 600 నివాస ప్రాంతాల్లో గిరిజనులకు మౌళిక వసతులు కల్పించడానికి గుర్తించడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరాల్లో ఇప్పటి వరకు 2,907 మంది గిరిజన లబ్దిదారులకు రూ.6.52 కోట్ల విలువైన వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడం జరిగిందన్నారు. అలాగే అటవీ హక్కుల చట్టం-2006 అటవీ ప్రాంతాల్లో 2005 సంవత్సరంకు ముందు నుంచి సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు అటవీ హక్కుల చట్టం కింద 22 మంది గిరిజన రైతులను 19.99 ఎకరాల భూమికి సంబంధించి వ్యక్తిగత పట్టాలను మంజూరు చేయడంతో పాటు, ఒక సామాజిక క్లైయిము కింద 50 మంది గిరిజనులకు హక్కులు కల్పించారు. అలాగే కుప్పం అసెంబ్లీ నియోజకవర్గంలోని 3 గిరిజన విద్యా సంస్థల్లో 3 పనులకు రూ.2.64 కోట్లను కలెక్టర్ మంజూరు చేశారు. ఇందులో ఒక పని పూర్తి కాగా, మరో రెండు పనులు కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలోని గిరిజన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో సుమారు 60 వేల మంది గిరిజనులు వున్నారని, వారి సమస్యలను గుర్తించి దశల వారీగా పరిష్కరిం చడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, రహదారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటికే గుర్తించిన ఆరు రోడ్ల నిర్మాణానికి త్వరలో అనుమతులు, నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిచేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వెంకటేష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శివప్రసాద్, గిరిజన సంఘ నాయకులు చిరంజీవులు, జివి రమణ, రాజశేఖర్, రవినాయక్, జిల్లా విజిలెన్స్ మానిటర్ కమిటీ ఎస్సీ, ఎస్టీ సభ్యులు మునస్వామి, రాజ్‌కుమార్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- టిడిపి మండల అధ్యక్షుడు రాయి సత్యం నాయుడు**

బాలాయపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. అంబలపూడి గ్రామంలో శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు ఇంటింటికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయయాత్ర కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అంబలపూడి గ్రామంలో స్థానిక టిడిపి నాయకులతో కలసి గ్రామంలోని శ్రీ రామ మందిరం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అందించిన సేవలను గురించి వివరించారు. చిలమనూరు గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ కును శ్రీహరి ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కలపత్రాలు పంచి వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ క్లస్టర్ ఇంచార్జి తాళ్లూరు ప్రసాద్ నాయుడు, జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి జడపల్లి కోటేశ్వరరావు గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు పార్లపల్లి రఘునాథ్ రెడ్డి, రమేష్ నాయుడు, భాస్కర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న సిపిఐ ఛలో ఢిల్లీ




సూళ్లూరుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీన తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ పరిధిలోని వట్రపాలెంలో నిర్వహించినమార్పు కోసం పాదయాత్రలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధర వల్లప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి తేవాలని మురళి డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించి చట్టబద్ధత చేకూర్చాలని, యువతను ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యపరచి ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని మురళి తెలిపారు. అలాగే వట్రపాళెంలో ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు సుధాకర్ రెడ్డి, ఆనంద్ బాబు, నాగేంద్ర, రమణయ్య, చెంగయ్య, బాలయ్య, బాలసుబ్రమణ్యం, బాబు, నాగరాజు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## 47 ఏళ్ల తర్వాత...పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




పుత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త : పుత్తూరులోని ఎస్ఆర్ఎస్ జూనియర్ కాలేజీ బైపిసి, ఎంపిసి గ్రూపులకు చెందిన 1977-79 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం ఆదివారం జూనియర్ కాలేజీలో జరిగింది. విద్యార్థి దశలో తమకు విద్యాబుద్ధులు నేర్పించిన జువాలజీ అధ్యాపకుడు నరసింహరాజును పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. పాత మిత్రులంతా కలిసి ఆ నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విశ్రాంత జువాలజీ లెక్చరర్‌ను సన్మానించి నపుడు పలువురు భావోద్వేగంతో ప్రసంగించారు. పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య, మిత్రులు సుబ్బరాజు, ఎన్.ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొనడం అప్పటి విద్యార్థుల మధ్య వున్న స్నేహబంధానికి స్ఫూర్తిగా నిలిచింది. కాలం గడిచినా, జీవితంలో ప్రతి ఒక్కరు తమ తమ రంగాల్లో స్థిరపడినప్పటికీ విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏళ్లు గడిచినా తమ మధ్య ఆత్మీయత చెదిరిపోలేదని చాటి చెప్పారు.

## నేడు ఎస్ఆర్‌పురంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఈ వారం ఎస్ఆర్ పురం మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో సైతం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఎస్ఆర్ పురం ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అధికారులు అందరు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేయాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**బీజేపీ శ్రేణులకు సామంచి శ్రీనివాస్ పిలుపు**



రేణిగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రేణిగుంట మండలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జిల్లా పదాధికారులు, మండల ఇన్‌చార్జిల సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించేలా ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రెండో దశలో ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడంతో పాటు, మండలాల్లో జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 18న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ గాలి పుష్పలత, మాజీ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మునిసుబ్రమణ్యం, అనంతపురం జిల్లా ఇన్‌చార్జి చంద్రప్ప, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి వరప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బీడీ బాలాజీ, నరేష్ బాబు, మునికృష్ణయ్యతో పాటు జిల్లా పదాధికారులు, మండల ఇన్‌చార్జిలు, వివిధ మోర్చాల రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 9 ప్రభాతవార్త: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఎ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్ట్ 10వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 08772227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

## వట్రపాలెంలో టిడిపి ఇంటింటా ప్రచారం




సూళ్లూరుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని వట్రపాలెంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాకరంగా నిర్వహి స్తున్న కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ కూటమి నాయకులతో కలసి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని తెలిపారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సారధ్యంలో అభివృద్ధి సంక్షేమం సమపాలలో పరుగులు తీస్తుందని ఆకుతోట రమేష్ వెల్లడించారు. అలాగే వట్ర పాలెంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపి, బాబు, వెంకటేష్ యాదవ్, తేజ యాదవ్, అలీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:ఎమ్మెల్యే




వెంకటగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రామ కృష్ణ హాజరై సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ సత్తా చాటనని తెలిపారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా నగర సంకీర్తన



వెంకటగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త: పట్టణం ఎన్టీఆర్ కాలనీ ఆరో వార్డులో సాయిబాబా మందిరంలో 26వ వార్షికోత్సవం సాయి పదం శిరిడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున బాబా అభిషేకం నుండి బాబా భక్తులు భక్తిశ్రద్ధలతో సాయి నామ సంకీర్తనలు భజనలతో హోరెత్తించారు. అనం తరం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని కొనసాగించారు. సాయంత్రం ఐదు గంటలకు పల్లకిలో భుజాలపై మోస్తూ సాయిబాబా, శరత్ బాబుజీ చిత్రపటాలతో ఎన్టీఆర్ కాలనీ పట్టణ పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా భజనలతో చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా భక్తిశ్రద్ధలతో సాయి నామ సంకీర్తనలతో మైమరిచిపోయారు.

## పౌరాణిక పద్య నాటికలతో అలరించిన కళాకారులు

**మహతి ఆడిటోరియంలో ఆరో రోజు నాటక ప్రదర్శనలు**



తిరుపతి విద్య, ఆగస్టు 9 ప్రభాత వార్త: స్థానిక మహతి ఆడిటోరి యంలో నిర్వహిస్తున్న నాటకోత్స వాల్లో భాగంగా ఆదివారం పౌరాణిక పద్య నాటికతో పాటు సామాజిక సందేశంతో కూడిన నాటికను కళాకారులు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఉత్సవాల్లో భాగంగా ఇది ఆరో రోజు కార్యక్రమం. కళాకారుల పద్య పఠనం, నటన, రంగస్థల ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది.డాక్టర్ పీవీఎస్ కృష్ణ రచన, దర్శకత్వంలో రూపొందిన పౌరాణిక పద్య నాటికలో భూలోకంలో పెరుగుతున్న పాపాలు, ఆకలి దప్పికలతో ముడిపడిన మానవ సమస్యలను ఇతివృత్తంగా తీసుకున్నారు. నరకలోకంలో పెరుగుతున్న భారాన్ని తగ్గించేందుకు త్రిమూర్తులు మానవ రూపాల్లో భూలోకానికి వచ్చి యజ్ఞయాగాదులు నిర్వహించేందుకు సంకల్పించడం, సహ్యాద్రిపై బ్రహ్మ యజ్ఞం ప్రారంభించడం, సరస్వతీదేవి ఆలస్యంగా రావడంతో చోటుచేసుకున్న పరిణామాలు నాటికలో ఆసక్తికరంగా చూపించారు.ఆకలి, దప్పికల వల్ల మానవుల్లో దుర్మార్గాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ సరస్వతీదేవి దేవతలను నీటి తావులుగా మారి మానవులకు సేవ చేయాలని శపించడం, అనంతరం కృష్ణ, వేణి నదులుగా మారి అనేక ఉపనదులను కలుపుకొని కృష్ణవేణిగా ఆవిర్భవించిన ఇతివృత్తాన్ని పద్యాలు, సంభాషణలతో ఆకట్టుకునేలా ప్రదర్శించారు. నీటి ప్రాధాన్యం, మానవ జీవనానికి నదుల అవసరాన్ని నాటిక ద్వారా చాటిచెప్పారు. అనంతరం శ్రీ ఖడ్గ తిక్కన కథాంశంతో మరో పౌరాణిక నాటికను ప్రదర్శించారు. కాటమరాజుకు చెందిన గోవులకు సంబంధించిన వివాదం క్రమంగా రాజ్యాల మధ్య ఘర్షణగా మారడం, ఖడ్గ తిక్కన యుద్ధంలో ధర్మానికి కట్టుబడి వ్యవహరించడం, చివరకు యుద్ధం కారణంగా చోటుచేసుకున్న విషాద పరిణామాలను నాటికలో చూపించారు. మంచి మనసులు నాటికకు చెరుకూరి సాంబశివరావు రచన, దర్శకత్వం వహించగా, పలు పాత్రల్లో జానకి, రమేష్, రాజమ్మ, సూర్య తదితరులు నటించారు. సంగీతం, ఆహార్యం, రంగాలంకరణలో కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు.

## నేడు కలువాయిలో వైఎస్ఆర్సిపి భారీ ర్యాలీ

**- మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ**

వెంకటగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త: డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై సిబిఐ చేత విచారణ జరపాలని మండల కేంద్రమైన కలువాయిలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరుగుతుందని వైసీపీ మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి, టెలికం సలహా మాలలు జిల్లా సభ్యులు చిట్టేటి హరికృష్ణ తెలిపారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, రాపూర్ మండలాల్లోని పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు ర్యాలీకి భారీగా తరలిరావాలని కోరారు. కలువాయి వీధిలో భారీ ర్యాలీ చేస్తామని తెలిపారు. డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు రిలే నిరాహార దీక్షలు కూడా చేశామని తెలిపారు. వారి ర్యాలీ కార్యక్రమాన్ని అందరూ సమిష్టిగా విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



తడ, ఆగస్టు 9 ప్రభాతవార్త: తడ మండలం కారూరు గ్రామం నందు వెలసి ఉన్న శ్రీశ్రీ శ్రీ పోలేరమ్మ దేవస్థానం నందు ఆదివారం వైభవంగా గ్రామస్తులు పూజలు నిర్వహించారు. ఉదయం భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు అంబళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పోలేరమ్మకు పొంగళ్ళు పెట్టి సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ గ్రామంలో వెలిసి ఉన్న పోలేరమ్మకు భక్తిశ్రద్ధలతో పూజించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం అదేవిధంగా ప్రతి ఏడాది అమ్మవారికి గ్రామస్తులు అంగరంగ వైభవంగా జాత నిర్వహిస్తామని గ్రామ పెద్దలు నీలకంఠం, జీవా, స్వామినాథన్, తెలియజేశారు.

## వైఎన్ఆర్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరణ



పెళ్లకూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పునబాక, అర్థమాల గ్రామాల నందు తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు యద్దల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎద్దల నరేందర్ రెడ్డి కార్యకర్తలును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలును ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కలిచేటి నరసింహులు, మాజీ అధ్యక్షులు గోగుతుట్టి మురళి, ప్రధాన కార్యదర్శులు భరత్, రమణ, వీరయ్య, చోడవరం.బాలకృష్ణ, నీలం. వెంకట్, మేకల పాపయ్య, శోభన్, వరలక్ష్మి పాల్గొన్నారు.